ఈనాడు
మహబూబ్‌నగర్

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

వేసవిలోనే జోరు..

మళ్లీ ఊసెత్తరు

ఉమ్మడి జిల్లాలో మంజూరైన ఇంకుడు గుంతల వివరాలు ఇలా..

జిల్లా	అనుమతి లభించినవి	అంచనా వ్యయం	పూర్తైనవి	నిర్మాణదశలో ఆగినవి
మహబూబ్‌నగర్	37,863	రూ.16.81 కోట్లు	16,408	9,621
నాగర్‌కర్నూలు	27,165	రూ.11.18 కోట్లు	9,248	5,524
వనపర్తి	14,239	రూ.5.85 కోట్లు	5,280	2,306
జోగులాంబ గద్వాల	19,555	రూ.8.16 కోట్లు	4,141	3,740



ఉమ్మడి జిల్లాలోని పది పురపాలికలు, నగర పంచాయతీల జనాభా : **5,88,087**

గృహాలు : **1,15,915**

ఇంకుడు గుంతలు : **20 శాతంలోపు**

- ఎండాకాలం కార్యక్రమంగా.. జల సంరక్షణ
- పురపాలికల్లో 20% లోపే ఇంకుడు గుంతలు

ఈనాడు డిజిటల్, మహబూబ్‌నగర్

మనిషి మనుగడకు నీరు తప్పనిసరి. భూగర్భజలాలు పెరిగితే భవిష్యత్తుల్లో నీటికొరత ఉండదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా భూగర్భజలాలు పడిపోతున్నాయి. ఎండాకాలం వస్తే నీళ్లు దొరక్క పడే ఇబ్బందులు సర్వసాధారణంగా మారుతున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పరిస్థితి మరీ అధ్వానం. ఇక్కడ రోజురోజుకూ భూగర్భజలాలు పడిపోతున్నాయి. సుమారు 30 గ్రామాలను డేంజ ర్‌జోన్‌గా (బోర్లు వేయరాదు) భూగర్భజల వనరుల శాఖ ప్రకటించింది. ఇలాంటి గడ్డు పరిస్థితుల నుంచి బయటపడేందుకు ప్రభుత్వాలు నడుం బిగించి దేశవ్యాప్తంగా ఇంకుడుగుంతల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాయి. మన రాష్ట్రంలోనూ పట్టణాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తేనే పురపాలక అధికారులు భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలన్న నిబంధనలు ఉన్నాయి. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ మహానగరంలో జల సంరక్షణ కోసం 'జలం - జీవం' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు శనివారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు పాలమూరు జిల్లాలపై కూడా ఇప్పటి నుంచే దృష్టి సారిస్తే మరో మూడు నాలుగు నెలల్లో వచ్చే వేసవి నాటికి కొంత మేరకైనా నీటికష్టాల నుంచి బయటపడగలం.

● ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారుగా 15 నుంచి 20 మీటర్ల లోతున భూగర్భజలాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 98,822 ఇంకుడు గుంతల నిర్మాణానికి గతంలో కేంద్ర ప్రభుత్వం ..మిగతా 3లో



జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో నీరు తగ్గి నిరుపయోగంగా ఉన్న చేతిపంపు

ఐటీ దాడులు జీఎస్టీ పుణ్యమే!

- వ్యాపారులకు చుక్కలు చూపించిన ధరల వ్యత్యాసం
- రెండు ప్రధాన విత్తన కంపెనీలపైనే దాడులు
- భారీగా దస్త్రాలు, హార్డ్‌డిస్కులు స్వాధీనం
- గద్వాల ఆర్గనైజర్లకు బిగుస్తున్న ఉచ్చు

ఈనాడు డిజిటల్, గద్వాల

కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టిన వస్తుసేవల పన్ను (జీఎస్టీ) విధానం వల్ల ఓ వ్యాపారి దేశంలో ఎక్కడ వ్యాపారం చేసినా.. ఎవరి నుంచి ఎవరు కొనుగోలు చేసినా జీఎస్టీ పరిధిలో ఉన్నవారు ప్రతి మూడు లేదా ఆరు ..మిగతా 3లో

ఊరంతా బంధువులే !

8,9లో..

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి

16 లో..



7 లో..

మహబూబ్‌నగర్ : కేజీబీవీ అకాడమీల క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఓ విద్యార్థిని విన్యాసాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, డీవైఎస్‌వో సత్యవాణి



10 పది విద్యార్థులకు పరీక్షే!

- కేంద్రాల్లో ఫర్నీచర్ కొరతతో ఇబ్బందులు
- శుద్ధజలం కరవు.. మూత్రశాలలు సరిగ్గా లేవు
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించిన అధికారులు

పదో తరగతి విద్యార్థులకు ఈ ఏడాది కూడా పరీక్ష కేంద్రాల్లో సమస్యలు ఉత్పన్నమవనున్నాయా.. చాలా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫర్నిచర్ లేని పరిస్థితి ఉంది.. దీంతోపాటు తాగునీటి సదుపాయం.. మూత్రశాలలు సైతం సరిగా లేవు.. ఫలితంగా విద్యార్థులు ఇబ్బందుల నడుమే పరీక్షలు రాయాల్సిన పరిస్థితి. వసతులు కల్పించాలని ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపించినా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. మార్చి 15 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తొందరగా ప్రత్యామ్నాయ చర్యలు చేపడితేనే విద్యార్థులకు ఇబ్బందులు తప్పుతాయి.

న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

జిల్లాలోని పరీక్ష కేంద్రాల్లో వసతులపై జిల్లా అధికారులు నివేదికలు తెప్పించుకున్నారు. ఎంత మేర బెంచీలు అవసరం ఉన్నాయి? తాగునీటి సౌకర్యం ఉందా? మూత్రశాలలు ఉన్నాయా? తదితర వివరాలను అధికారులు తెప్పించుకోగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేవని తేలింది. దీంతో 36 పాఠశాలల్లో 2452 బెంచీలు కావాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. దీంతోపాటు పరీక్ష ..మిగతా 3లో

- ఈ ఏడాది గుర్తించిన పరీక్ష కేంద్రాలు : **93**
- పరీక్ష రాయనున్న విద్యార్థులు : **21,100**
- అవసరమైన బెంచీలు : **2 వేలు**
- మూత్రశాలలు సరిగ్గా లేని పాఠశాలలు..: **41**
- తాగునీటి సదుపాయం లేని పాఠశాలలు : **8**



ఇది జిల్లా కేంద్రంలోని షాపాబుగుట్ట ఉన్నత పాఠశాలలోని ఓ తరగతి గది. ఈ పాఠశాలను పదో తరగతి పరీక్ష కేంద్రంగా ఎంపిక చేశారు. బెంచీలు లేక విద్యార్థులు కింద కూర్చున్న ఈ బడిలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో ఇదే ఇబ్బంది తప్పనట్లే.

ఇవి నవాబుపేట పాఠశాలలో సరిగ్గా లేని మూత్రశాలలు. వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బంది పడుతుండగా పదో తరగతి పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేశారు. పరీక్ష సమయంలో అవసరాలు తీర్చుకోవాలంటే విద్యార్థులు ఇబ్బంది పడాల్సిందే.



EENADU CLASSIFIEDS



BIRTHDAY GREETINGS



EENADU NRPT: 8008001664





2 Years old Pure Murraiah 7 Male Buffaloes for Sale Contact : 9666923332/ 9666966686

POULTRY

నిన్నటి రోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 398/- చిల్లర ధర రూ॥ 4.60 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 52/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.



ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ప్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugu-nafoods.co.in Ph: 7680901127, 040-30923000

Value Cars: All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

School Bus For sale Model 2006 Seat Capacity-26, Swaraz mazda Wanaparthy 9160018292, 9246853913.

New Bharath Auto consultants. MBNR Fortuner 14 XUV500 12,14 Duster 2013, Bolero slx10,11,13 Tavera 06,12 Dizire12,14 Alto lxi 09,12,14 Eon 2015 tata Bolt 2016 Vista 2014 Accent 04,09 Xcent 2014 Ritz 2016 Honda city Zx 2006 willys jeep Nano 2012 ambassdor 2012 verna sx 2011 Cont: 9885736990, 08542-271990.

VEHICLES WANTED

లాంగ్ చాచిస్ (32 అడుగుల బాడీ) గల 10 టైర్లు లారీలు కావలెను. ✆ 99669 37369, 93921 21613.



WANTED DEALERS/AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

మనీ ట్రాన్స్ఫర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

హైదరాబాద్‌లో తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. ✆ 94914 57236, 94918 55236.



B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

D.Ed. అడ్మిషన్ కొరకు 2016-2018 అడ్మిషన్‌లు కలవు. D.Ed. సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో కలవు. కొద్ది సీట్లు మాత్రమే కలవు. Ag సంప్ర:90598 60817 , 77029 66308.

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Academy Cell: 8106712628, 9441016103, 9701420421

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.

JOB TRAINING

మన తెలంగాణ ప్రభుత్వ ప్రకటన మేరకు రాబోవు కాలంలో మంచి ఉద్యోగ అవకాశాలు కలిగిన గ్రేడ్-3 సి.ఎల్.ఐ.ఎస్.సి (CLISC) కోర్సు చేయుటకు చివరి తేది 09.01.2018 ఇంటర్ మీడియట్ అపై, విద్యార్థులు కలిగిన వారు అర్హులు వివరాలకు డైరెక్టర్ జ్ఞానసాయి ఇన్స్టిట్యూట్, జడ్చర్ల Cell: 9849336556.



FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com



MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.



ASTROLOGY

క్రొత్త ఇంటి ప్లానులు/ వాస్తు మార్పులు 100% వాస్తుతో ఇవ్వగల ఏకైక ప్లానర్ NVS ప్రకాష్ (గౌరు తిరుపతిరెడ్డి గారి శిష్యుడు) - నేనిచ్చిన ప్లానును మీ స్నేహితులకు, బంధువులకు చూపించండి. ఒక్క వాస్తు తప్పు చూపిస్తే మీ ఫీజుకి డబుల్ అమౌంట్ ఇస్తాను. 7702013145



FLAT FOR SALE

యం.నగర్ టౌన్ వెంకటేశ్వర కాలనీలోని అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 80% హౌసింగ్ లోన్ ఫెసిలిటి కలదు. సంప్ర: 7013510429, 8464910162.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

భగీరథ కాలనీలో లక్ష్మీనివాస్ అపార్ట్‌మెంట్‌లో 4th Floorలో 502,503 2BHK అమ్మడానికి కలవు, కారు పార్కింగ్ సౌకర్యం కలదు, ఒక్కొక్కటి 980 SFT Cont: 9542555551.

HOUSE FOR SALE

Indp Houses at Kothur (Bangalore Highway) @ Rs. 25 Lakhs in 200 Sq.yds Plot Near P&G NATCO & Shamshabad 9959834503, 9030262246

యం.నగర్ కోస్గిరోడ్ T.D గుట్ట నందు సున్నం బట్టి ఇండియన్ పెట్రోల్ బంకుకు మెయిన్ రోడ్ ఆపోసిట్ ప్రక్కన సింగల్ బెడ్‌రూమ్ 2షెటర్స్ పైన 3 రూమ్స్ కలవు, కావలపిన వారు సంప్ర: 9849838980, 7013138413.

PLOT FOR SALE

మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీ రామన్‌పాడ్ వాటర్ ట్యాంక్ ఎదుట ఉత్తర దిశ రోడ్డుగల 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు, సంప్ర: 7780684707, 8125192702.

Shamshabad, Shadnagar, HMDA & DTCP Plots, Nr.Kisannagar, L.P.No: 159/2017/H1, Spot Registration & Bank Loan ✆ 7287807376 / 9849326820

Ibrahimpatnam HMDA Approved Plots Near To BDL @ 6800 Per Sq.yd Gated Community with Club House, Swimming Pool. GHARR ✆ 9989933005

నాగర్‌కర్నూల్ జిల్లా యందు కొల్లాపూర్ X Roadలో 200 చ॥గ॥ మెయిన్‌రోడ్ నుంచి 2nd Bit అమ్మకానికి కలదు. (No Agents). ✆ 8790804284/ 8790811130/ 7799118859.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

బెంగళూరు హైవే షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటిలో అన్ని Dev తో 147, 193 గ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

ISO కంపెనీ DTCP ఓపెన్ ప్లాట్స్ SYD 6500/- 12 నెలలు EMI కలదు. @ షాద్‌నగర్ హైవే NRSI, టోల్ ప్లాజా ✆ 9885569761/ 8074654663.

షాద్‌నగర్ 5.88 Laks 1 ప్లాట్ DTCP 290/HRO/ H1 with బ్యాంక్ లోన్స్ 24/7 సెక్యూరిటీ OPP: బాబాధాబా గేటెడ్ కమ్యూనిటీ Ph: 9010570349.

షాద్‌నగర్ హైవేలో (జడ్చర్లకి 10km దూరంలో 300 Acresలో formland per Sq Ad 1299 మాత్రమే సంప్రదించండి. 9121795352.

రోజులు మారిన ఇంకా మనం మారలేదు ఇంట్లో బైకులు, బయట కార్లు చాలా నష్టం ప్లాట్లు ఇల్లు చిన్న, పెద్దదైన పైన ఇల్లు కింద 80% పార్కింగ్ ఉన్న అమ్మిన లాభం ఎనుగొండ ఎదిరలో ప్లాట్లు అమ్మేకొనేవారు సంప్ర: 9059506979.

వనపర్తిలో ప్లాటు అమ్మబడును, 1)200 చ॥గ స్విమ్మింగ్ పూల్ వెనక కర్నూల్ రోడ్ 11 లక్షలు 2) 150 చ॥గ రాజనగరం రోడ్ 7 లక్షలు ✆ 9666063516.

LEASE/RENT

Vehicle Showrooms Workshops, Supermarkets, Hotels, Banks, Schools, Hospitals మొ॥ వాటికి అనువైన Shutters & స్థలం, Maheswari talkies ప్రక్కన, Hyd road, ఏనుగొండ, మ.నగర్ సంప్ర: 9705368414, 9440296129.

Running Nursing home at Rajendranagar, Mahabubnagar for Lease Cont: 8639545745. 9866298710

PROPERTY FOR SALE

Commercial Property For Sale G+1 300 Sqyds Clear Title at Market Mahaboobnagar Contact: 9652814755/ 9885303633

At Achampet town, 565 sqyds Plot with 7 shutters semi commercial building for sale 9948281154.

LEASE/SALE

నాగర్‌కర్నూల్ బస్టాండ్ ఎదురుగా నల్లవెల్లి రోడ్‌లోగల 7 షెట్టర్స్ మరియు 5 పోర్షన్లు గల కాంప్లెక్స్ అమ్మబడును, Cell: 9505999271, 9966500522.



Wanted Delivery Boys & Girls for Petrol Pump Minimum 10th Pass and Cashier & Manager at Kottur, Shadnagar. Interview on 9/1/18 ✆ 8466807484

Wanted Senior Assembly Fitters, Senior Electricians, Factory Manager for Electric Autos Manufacturing Factory in Shamshabad. Experience Must. Room Available for Bachelors. Email: sritech1952@gmail.com, Ph: 9177755525

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Wanted Delivery Boys & Girls for Petrol Pump Minimum 10th Pass and Cashier & Manager at Kottur, Shadnagar. Interview on 9/1/18 ✆ 8466807484

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

డ్రైవర్లు కావలెను. హైదరాబాద్‌లో పనిచేయుటకు అనుభవంగల కారు డ్రైవర్లు కావలెను. ✆ 9348484859/ 9391842630

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

నర్సింగ్‌కేర్,పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

ఇఫ్కో -టోకియో ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, వయస్సు: 27 సం॥. సెల్: 98481 82135.

కావలెను: షాద్‌నగర్ సమీపంలో లేయర్ పౌల్ట్రీఫార్మ్‌లో పనిచేయుటకు అనుభవంగల సూపర్‌వైజర్లు, వర్కర్లు కావలెను. వసతి కలదు. భార్యాభర్తలకు ప్రాధాన్యత ✆ 9848139082

హరూన్ బజాజ్ నందు పనిచేయుటకు Sales Executive అనుభవం కలవారు కావలెను, Female/Male (Q: Inter లేదా Degree) ఆకర్షణీయమైన జీతం Incentive మ.నగర్ Cont: 9010844460, 9666152007.

Avanthi Lodge మ.నగర్ నందు పనిచేయుటకు Receptionist Accounting Clerk, Supervisor కావలెను, సంప్ర: 9705368414, 9440872876.

Avanthi Lodge మ.నగర్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ (Room boys), బాత్‌రూమ్ క్లినర్స్ (Bath Room Cleaners) కావలెను, సంప్ర: 9440872876.

శ్రీజయరామ ఆటోమోటివ్స్, మహబూబ్‌నగర్ వారికి EPC, ELF, Sales డివిజన్లలో పనిచేయడానికి అనుభవం కలిగిన Sales Executives కావలెను, 2 వీలర్ నందు పనిచేయడానికి మెకానిక్స్ కావలెను, మహబూబ్‌నగర్ నందు పనిచేయడానికి అకౌంటెంట్స్ కావలెను, ఆఫీస్ బాయ్స్ కావలెను సంప్ర: 8498039990, 8498096529. email: jayarama,hrd@gmail.com

సదీప చిట్స్ ప్రై లిమిటెడ్ దేవరకద్ర, మరికల్, మక్తల్, తాండూరు ఏరియాలలో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ మరియు రికవరీ స్టాఫ్ కావలెను, సెల్: 949064973, 9398997352.

ప్రముఖ సంస్థలలో మెయింటెనెన్స్ ఇంజనీర్స్, DEO, Jr. అసిస్టెంట్స్, అటెండర్స్, సూపర్‌వైజర్స్ M/F. max994466@gmail.com. ✆ 7660097618, 7995913818.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్దుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్దులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

Wanted Experienced service advisors used cars evaluators for green honda cars show room at Mahabubnagar minimum 3yrs experience cont: 7331151560.

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

MKR కంపెనీకి ఫీల్డ్‌స్టాఫ్ కావలెను. Exp: 1 Yr, జీ॥ 10-12 వేలు+ TA+DA+ ఇన్సెంటివ్స్. వయస్సు: 35 సం॥ లోపు. మహబూబ్‌నగర్ లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 9948112204.

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంచార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

ఎలక్ట్రీషిన్లు కావలెను హౌస్‌వైరింగ్‌లో 1 లేక 2 సం॥లు అనుభవం గల ఎలక్ట్రీషియన్‌లు మరియు హెల్పర్లు కావలెను. Contact: 9959613219

Wanted క్యాటరింగ్ బాయ్స్ for Functions, Hotels, Offices out door/ In door Qly: SSC pass/ Fail Part time only సంప్ర: 8074241707, 7075077761.

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

AIRTEL డిస్ట్రిబ్యూటర్స్ దగ్గర మార్కెటింగ్ చేయుటకు యువకులు కావలెను. స్మార్ట్‌ఫోన్ కలిగివుండాలి. జీ: 10,000 +ఇన్సెంటివ్స్ + భోజనవసతి కలదు. 83740 70404, 97005 08082.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

Wanted teachers to teach English Primary Primary English, High School Biology (VIII to X) Nagarkurnool Pls. Cont: 9000018236, 7674952248.

శెట్టి కాంప్లెక్స్ దగ్గర గల ఇంటర్నెట్ సెంటర్‌లో పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను, Ph.no 9059807070.

B.Com Computer, Accounts tally పై అనుభవం ఉన్న స్త్రీ లేదా పురుషులు కావలెను, మంచి జీతం 9440702330, 9703434901.

నూతనంగా ఏర్పడిన GST ఆఫీస్ నందు పర్మినెంట్ మార్కెటింగ్ మేనేజర్ కావలెను, 2 సం॥ అనుభవంతో డిగ్రీ ఉండాలి, జీతం 12000/- మా బయోడేటాను gstservices777@gmail.comకు పంపండి. ✆ 9765219292.

Onida సర్వీసింగ్ సెంటర్‌లో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్, TV టెక్నీషియన్స్ కావలెను, అనుభవం లేనివారికి అనుభవం నేర్పించబడును, Cell: 9642573197.

రెయిన్‌బో హాస్పిటల్ న్యూటౌన్ మ.నగర్ నందు పనిచేయుటకు అనుభవం గల లేడి డాక్టర్ MBBS/BHMS/BAMS మరియు GNM/ANM సిస్టర్స్ అర్జెంట్‌గా కావలెను, మంచి జీతం సంప్ర: 9441347355, 9502111143.

Samsung Service సెంటర్ న్యూటౌన్ MBNR నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్(F), డాటా ఎంట్రీ ఆపరేటర్స్& స్టోర్ అసిస్టెంట్ కావలెను, (MBNR లోకల్ వారు) సెల్: 9491057758.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

Wanted teachers for Primary Maths, English and Computer Contact immediatly 7659099444, 9985856710.

Wanted experienced and trained teachers for Hindi, Telugu & Pre Primary Shreshta high School Srinivasa colony MBNR Ph; 7075440800.

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

ACCOUNTING

Senior Accountant M/F Minimum 5 Yrs Experience in Tally for Petrol Pump at Kottur, Shadnagar Full/Part time. Interview on 9/1/18 ✆ 8466807484



AYURVEDIC

నడుంనొప్పి, మెడనొప్పి, మోకాళ్ళనొప్పి నరాల వ్యాధులకు ఇతర అన్ని రకాల వ్యాధులకు ఖచ్చితమైన చికిత్స శ్రీ సంజీవిని ఆయుర్వేదం Opp: ఆంధ్రాబ్యాంక్, పద్మావతి కాలనీ, మం.నగర్, సెల్: 9440351293.

UNANI

పురుషుల బలహీనతలు లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్కలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పూర్ రోడ్ మ.నగర్: 9948207009.

GASTROENTEROLOGY

డా॥ M.D.జిలాని, M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం. మొ॥ ★ డా॥ ఫెహమీనా. M.D. గర్భిణీ & స్త్రీవ్యాధి నిపుణులు. KGN హాస్పిటల్, KVR గార్డెన్, కర్నూలు. ★ హెల్త్‌కార్డ్ సౌకర్యం కలదు. 94417 64542.

SKIN

డా॥ ఎస్.కొండారెడ్డి, M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd), క్లినిక్. అపోలో ల్యాబ్ దగ్గర, NRపేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV ఎయిడ్స్, సెక్స్ సమస్యలు చూడబడును. 08518 - 228666, 89787 66142.

ENT

విమల ENT హాస్పిటల్

డా॥ ప్రశాంత్‌పెద్ది MS ENT
చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు
★ ఇ.యన్.టి
★ అడియో మెట్రి
Opp: R&B Guest House, Newtown, MBNR
Cell: 9666553351
08542-243322

Eenadu,MBNR: 8008550249



శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్వనాద్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారాముల అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రై+ A/C బ+టీ+ టీ+టీ+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశీ 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చట్టసభల్లో పద్మశాలీలకు అవకాశమివ్వాలి


ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు జి.యాదగిరి

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : చట్టసభల్లో పద్మశాలీలకు తగిన స్థానం కల్పించాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. పద్మశాలీల సమస్యల వాణి వినిపించేందుకు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు.

కార్యవర్గం ఏర్పాటు : పద్మశాలీ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడిగా దిడ్డి ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు యాదగిరి ప్రకటించారు. జిల్లాలో పద్మశాలీలను ఏకం చేసేలా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పుంజాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వింజమూరి రవీందర్, సంయుక్త కార్యదర్శిగా మాకం మోహన్‌రావు, జిల్లా ప్రచార కార్యదర్శిగా చిక్కా వెంకటరమణను నియమించారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పులి రాజు, ఉపాధ్యక్షుడు పొబ్బతి రవి, నాయకులు మధు, బాను, కన్నా, కిశోర్ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారా..

అన్ని కులాల వారికి ఉచిత రిజిస్ట్రేషన్



వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ, యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరమవుతుంది. ఆసక్తి గల యువతీ, యువకులు వారి తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు సందేహాల నివృత్తికి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించగలరు.

చిరునామా : ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, డోర్ నంబర్ : 1-6-72/6, టీఎన్జీవోస్ కార్యాలయం ఎదురుగా, తెలంగాణ చౌరస్తా, మహబూబ్‌నగర్. ఫోన్ నంబర్: 8008551130.

- రిజిస్ట్రేషన్ కోసం వచ్చే సమయంలో వధువు లేదా వరుడుకు సంబంధించిన బయోడేటా, గుర్తింపు కార్డులు (Aadhar card/ passport/ Driving licence// voter id)& కార్డు సైజు ఫొటో తప్పక వెంట తీసుకురావాలి. లేదా వాట్సాప్ నంబర్ 8008529393కి పంపగలరు.

ఈనాడు పెళ్ళిపందిరి.నెట్

- నిరంతరం సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

ఎస్సీ, ఎస్టీ కమిషన్ల విభజనకు గవర్నర్ స్పందించాలి


మాట్లాడుతున్న జిల్లా గిరిజన యువజన, విద్యార్థి సంఘం అధ్యక్షుడు రవిరాథోడ్

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ కమిషన్లను విభజించేందుకు రాష్ట్ర గవర్నర్ స్పందించాలని జిల్లా గిరిజన యువజన, విద్యార్థి సంఘం అధ్యక్షుడు రవిరాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని గిరిజన భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని 2003లో భారత రాజ్యాంగాన్ని సవరణ చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో వెంటనే రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకుని ప్రభుత్వానికి ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు ఆదేశించాలని అన్నారు. గిరిజన సేవాసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మణ్‌నాయక్, ఎ.గోవింద్‌నాయక్, వి.కిషన్‌నాయక్, వి.లక్ష్మణ్‌నాయక్, ఆర్.చందూనాయక్, తిరుపతినాయక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



పరిమళించిన మానవత్వం

గండీడ్ మండలానికి చెందిన మాజీ సైనికుడు ప్రమాదంలో గాయపడి లేవలేని స్థితికి చేరుకున్నారు. ఆయన సాయం కోసం కలెక్టర్‌ను కలవడానికి కలెక్టరేట్‌కు రాగా అక్కడే ఉన్న భవన నిర్మాణ రంగ కార్మికులు వీల్‌ఛైర్‌తో సహా మెట్లపై నుంచి తీసుకెళ్లి కలెక్టర్ ఛాంబర్ వద్ద దించారు.. మానవత్వాన్ని చాటారు..

– న్యూస్‌టుడే, కలెక్టరేట్

పది విద్యార్థులకు పరీక్షే !

(మొదటి పేజీ తరవాయి) కేంద్రాలుగా గుర్తించిన పాఠశాలల్లో మూత్రశాలలు ఉన్నా ఉపయోగించుకోలేకుండా ఉన్నాయి. తాగునీటికి చేతి పంపు, బోర్లే ఆధారం. ఈ నీటిని విద్యార్థులు తాగేందుకు ఆసక్తి చూపడం తక్కువే. కొన్ని పరీక్ష కేంద్రాల్లో మాత్రమే ఆర్వో ప్లాంట్లు ఉండడంతో శుద్ధనీరు విద్యార్థులకు అందే అవకాశం ఉంది.


ప్రభుత్వం కొత్తగా సరఫరా చేసిన బెంచీల్లో ఇద్దరే విద్యార్థులు కూర్చుంటున్న దృశ్యం

కొత్త బెంచీలు సరిపోవు : జిల్లాలో ఫర్నీచర్ కొరత దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేకంగా 1800 బెంచీలను ప్రభుత్వం పాఠశాలలకు పంపించింది. సాధారణంగా తరగతులు వినేందుకు ఇద్దరు విద్యార్థులు మాత్రమే కూర్చునేందుకు వీలుగా ఇవి ఉన్నాయి. ఇక పరీక్షలకు అయితే ఒకే ఒక్క విద్యార్థి కూర్చోవడానికి వీలు ఉంటుంది. సాధారణంగా నలుగురు కూర్చునేందుకు అనువైన బెంచీలను గతంలో ఇచ్చేవారు. కొత్తగా ఈ ఏడాది కేవలం ఇద్దరు కూర్చునే బెంచీలను మాత్రమే సరఫరా చేయడంతో అదనంగా ఫర్నీచర్ అవసరమైన పరిస్థితి.

ఏర్పాట్లు చేస్తున్నాం : పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో వసతులపై నివేదికలు తెప్పించుకుంటున్నాం. బెంచీల సమస్య ఉంటే సమీప పాఠశాలల నుంచి సర్దుబాటు చేస్తాం. ఆ అవకాశం లేకపోతే ఉన్నతాధికారులకు తెలిపి ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– సోమిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి

వేసవిలోనే జోరు.. మళ్లీ ఊసెత్తరు

(మొదటి పేజీ తరవాయి) అనుమతులు ఇచ్చింది. ఇందులో ఇప్పటివరకు 35,077 మాత్రమే నిర్మించారు. మిగితావి వివిధ దశలో ఉన్నాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల పురపాలికలు.. నాగర్‌కర్నూలు, బాదేపల్లి, అయిజ, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నగర పంచాయతీల పరిధిలో మొత్తం 1,15,915 ఇళ్లు ఉండగా.. ఇందులో కనీసం 20 శాతం కూడా ఇంకుడు గుంతలు లేవు. ప్రధానంగా పట్టణాల్లో స్థల సమస్య కారణంగా చెప్పి చాలామంది ఇంకుగు గుంతలు ఏర్పాటు చేసుకోవడం లేదు. గృహ నిర్మాణానికి అనుమతి కోరే సమయంలో మాత్రం ఇంటినిర్మాణ ప్రణాళికలో ఇంకుడు గుంతను చూపుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం కనబడదు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఇంకుడు గుంతల ఏర్పాటు తూతూమంత్రంగా మారుతోంది. అసలే తక్కువ వర్షపాతం జిల్లాగా ఉన్న పాలమూరులో రోజురోజుకూ భూగర్భజలాలు పడిపోతున్నాయి. వేసవిలో హడావుడి చేసే అధికారులు ఇప్పటినుంచే ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాల్సి ఉంది.

క్షేత్రస్థాయి అధికారుల్లో చిత్తశుద్ధి లోపం, బిల్లుల పెండింగు వంటి కారణాలతో ఉమ్మడి జిల్లాల్లో ఇంకుడు గుంతల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. అధికారులు కూడా ఎండాకాలంలోనే ఇంకుడు గుంతలపై ప్రచారం చేస్తూ.. మిగతా సమయాల్లో పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు మరిచిపోతున్నారు. ప్రభుత్వ సూచనల మేరకు గ్రామాల్లో చాలామంది ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకున్నారు. వీటికి ఇంకా బిల్లులు రాలేదు. ఇది చూసి మిగతా వారు ముందుకు రావడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'నీరు - మీరు' పథకం ద్వారా పట్టణాల్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని చట్టం తీసుకొచ్చారు. ప్రస్తుతం పట్టణాల్లో 20 శాతం కూడా ఇంకుడు గుంతలు లేవంటే ప్రభుత్వ నిబంధన అమలు తీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేసవి ప్రారంభంలోనే జిల్లాలో భూగర్భజలాలు పూర్తిగా పడిపోవడం తరచూ చూస్తున్నదే. జనం కనీస అవసరాలకు కూడా కటకటపడుతుంటారు. బోర్లు పూర్తిగా ఎండిపోతాయి. గత కొన్నేళ్లుగా ఉమ్మడి జిల్లాలో ఇదే దుస్థితి. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు మహానగరంలో చేపడుతున్న 'జలం - జీవం' కార్యక్రమ స్ఫూర్తితో ఉమ్మడి జిల్లా అధికారులు ఇప్పటినుంచే ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఐటీ దాడులు జీఎస్టీ పుణ్యమే!



(మొదటి పేజీ తరవాయి) నెలలకు ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను నిబంధనల మేర వ్యాపార పరిమితిని బట్టి పన్ను చెల్లిస్తారు. ఈ కొత్త విధానంలో పన్నుకు ఎగనామం పెట్టడానికి ప్రయత్నిస్తే ఆదాయపుపన్ను శాఖ నిబంధనల్లో ఉన్న 27 వరుసల్లో (కాలమ్స్) ఎక్కడో ఒకచోట దొరికిపోవటం ఖాయం. సరిగ్గా ఇలాంటి ఉచ్చులోనే గద్వాల విత్తనపత్తి ఆర్గనైజర్లు ఇరుక్కున్నారు. ఇదివరకున్న ఆదాయపు పన్ను విధానంలో వ్యవసాయ అమ్మకాలు, కొనుగోళ్లకు ఎలాంటి పాన్ నంబరు లేకుండా 1962 ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఫాం 60, ఫాం 61 కింద పన్ను మినహాయింపు ద్వారా వ్యాపారం సాగించవచ్చు. దీనిని అడ్డు పెట్టుకొని ఆర్గనైజర్లు రైతుల ముసుగులో ఏళ్లతరబడి ఆదాయపు పన్నుకు రూ.కోట్లలో ఎగనామం పెట్టిన వైనం ఐటీ శాఖకు కళ్లకు కట్టినట్టుగా కనిపించిన క్రమంలో గద్వాల ప్రాంతంలో గత మూడు నాలుగు రోజులుగా సీడ్ ఆర్గనైజర్ల ఆస్తులు, వ్యాపారాలపై ఐటీ శాఖ మూకుమ్మడి దాడులకు దిగినట్లు తెలిసింది. ముఖ్యంగా రెండు విత్తన కంపెనీలు ఆదాయపు పన్ను శాఖకు దాఖలు చేసిన ఆర్థిక లావాదేవీల్లో వ్యత్యాసంపై దృష్టి సారించిన ఐటీ శాఖ వారి ద్వారా మధ్యవర్తులుగా ఉండి రైతులకు చెల్లింపులు జరిపిన ఆర్గనైజర్ల బ్యాంకు ఖాతా వివరాల ఆధారంగా దాడులకు దిగినట్లు సమాచారం. అయితే.. కేవలం ఈ ఒక్క ఏడాదితోనే సరిపెట్టకుండా గత ఎనిమిదేళ్ల వ్యవధిలో ఆ రెండు ప్రధాన విత్తన కంపెనీల ద్వారా జరిగిన వ్యాపారం.. విత్తన కొనుగోళ్లు, చెల్లింపులపై పూర్తిగా దృష్టి సారించి వివరాలు సేకరించటంతోపాటు వాటి ఆధారంగా చెల్లింపులు జరిపిన బ్యాంకు ఖాతాల సాయంతో గద్వాల ప్రాంతంలో దాడులకు ఉపక్రమించారు. శుక్రవారం రెండు విత్తన కంపెనీలకు ఉన్న ప్రధాన కార్యాలయాల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు బృందాలుగా విడిపోయి ఏకకాలంలో విస్తృతంగా దాడులు జరిపి.. పెద్దఎత్తున హార్డ్ డిస్కులు, కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో ఆదాయపన్ను ఎగ్గొట్టిన కోణాలు మరిన్ని బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

- గద్వాల ప్రాంతంలో గత 12 ఏళ్లుగా రైతుల నుంచి విత్తనపత్తి విత్తనాలను మధ్యవర్తుల ద్వారా కొనుగోలు చేస్తున్న ఈ రెండు విత్తన కంపెనీల మధ్య రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విత్తన వ్యాపార విషయంలో నెలకొన్న పోటీ వల్ల గత రెండేళ్ల నుంచి వైరం కొనసాగుతున్నట్లు తెలిసింది. ఇది ఒక కోణం కాగా.. మరో కోణంలో రెండు కంపెనీలు ఆదాయపు పన్ను శాఖకు దాఖలు చేసిన ఆర్థిక లావాదేవీల వివరాల్లో ప్రతి కేజీ విత్తనాలకు రైతుకు చెల్లించిన సొమ్ము కాలమ్‌లో రూ.670 అని పేర్కొన్నట్లు సమాచారం. వాస్తవానికి గద్వాలలో రైతుకు రూ.420 మాత్రమే చెల్లిస్తున్నారు. కంపెనీలు పేర్కొన్న టీడీఎస్ వివరాల ప్రకారం ప్రతి ఏటా రూ.వందల కోట్లు మధ్యవర్తుల ద్వారా రైతులకు చెల్లించడానికి బ్యాంకు ద్వారా లావాదేవీలు జరిపారు. దీనిని పసిగట్టిన ఆదాయపు పన్ను శాఖ ఆ వివరాల సేకరణపై దృష్టి సారించింది. ఇదే క్రమంలో గద్వాల ప్రాంత రైతులను విత్తనపత్తి కంపెనీలు, ఆర్గనైజర్లు కలిసి ముంచుతున్న వైనంపై ఉద్యమం చేస్తున్న వారు మరింత కీలక సమాచారంతో ఉప్పందించినట్లు తెలుస్తోంది. ఆర్థిక లావాదేవీల్లో వ్యత్యాసం పసిగట్టి.. బ్యాంకు ఖాతాల వివరాలను గుట్టుగా సేకరించి, ఆదాయపు పన్ను ఎగ్గొట్టినట్టు ఖరారు చేసుకున్నాకే ఐటీ అధికారులు దాడులకు దిగినట్లు చెబుతున్నారు. విత్తన కంపెనీలు తాము రైతులకు చెల్లించినదాంట్లో రూ.70 ప్రతి కేజీకి సర్వీసు ఛార్జీల రూపంలో ఆర్గనైజర్లకు ఇచ్చినట్లు పేర్కొనటం కూడా ఆర్గనైజర్లు ఉచ్చులో ఇరుక్కోటానికి కారణమైనట్లు సమాచారం. సర్వీసు ఛార్జీలు తీసుకున్న తర్వాత ఆదాయపుపన్ను నిబంధనల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ కింద 14.5 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఇక్కడ రైతుల ముసుగులో కొనుగోళ్లు, అమ్మకాలు జరిపి.. ఆదాయపు పన్ను నిబంధనల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకున్న ఆర్గనైజర్లు కొంతమేర మాత్రమే పన్ను చెల్లించి, భారీగా ఎగనామం పెట్టినట్లు ఐటీ అధికారులు పసిగట్టారు. ఆదాయపుపన్ను శాఖకు రెండు విత్తన కంపెనీలు దాఖలు చేసిన ఒక్క ఏడాది ఆర్థిక లావాదేవీలోనే రూ.160 కోట్ల మేర వ్యత్యాసం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మిగతా 9 కంపెనీల వ్యవహారం ఎలా ఉందో అర్థం కాని పరిస్థితి. ఇదే క్రమంలో గత ఎనిమిదేళ్ల వ్యవధిలోని వ్యత్యాసాలు పరిగణనలోకి తీసుకుంటే.. రైతులు ఎంతమేర మునిగారో లెక్క తేలి కళ్లు బైర్లు కమ్మడం ఖాయమని పేరు చెప్పటానికి ఇష్టపడని ఆదాయపు పన్ను శాఖ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	86–00
రిటైల్	108–00	106–00
డ్రెస్డ్	157–00	154–00
స్కిన్‌లెస్	178–00	180–00

నారాయణపేట

8న నాటక ప్రదర్శన

నారాయణపేట, న్యూస్‌టుడే : పేటలోని జీపీశెట్టి ఫంక్షన్‌హాల్‌లో 8వతేదీ సాయంత్రం ఆరు గంటలకు పాలమూరుకు చెందిన స్వర లహరి కల్చరల్ అకాడమీ సభ్యుల చేత వివేకానందమ్ అనే నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ పుర ప్రముఖులతో పాటు కళాకారులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు తెలిపారు.

టీమాస్ మండల కార్యవర్గం ఎన్నిక

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల వేదిక (టీమాస్) మండల కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకులు టి.సాగర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. టీమాస్ మండల ఛైర్మన్‌గా డా.మనోహర్‌గౌడ్, మండల కన్వీనర్ బల్‌రామ్‌ను ఎన్నుకున్నారు. వీరితో పాటు మండల పూర్తి స్థాయి కార్యవర్గం, కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు చెప్పారు.

పంచ్ కొడితే పతకాలే !

కరాటేలో కస్తూర్బా బాలికల ప్రతిభ



కోయిలకొండ : కరాటే సాధన చేస్తున్న బాలికలు

న్యూస్‌టుడే, కోయిలకొండ

ఉదయం ఇంటి నుంచి బడికి వెళ్లిన చిన్నారులు.. ఉద్యోగాలకు వెళ్లిన యువతులు, మహిళలు ఎలాంటి ప్రమాదాల్లో చిక్కుకోకుండా సాయంత్రం తిరిగి ఇంటికి క్షేమంగా చేరే వరకు తల్లిదండ్రులకు నిత్యం నిరీక్షణే.. సమాజంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలే వారిలోని ఆందోళనకు కారణాలు. ఇలాంటి ఘటనల నుంచి తమను తాము కాపాడుకో వడానికి రణవిద్య అవసరం. అయితే కొందరు బాలికలు ఇంతటితో ఆగకుండా ఆత్మరక్షణకు నేర్చుకొన్న విద్యలో మరిన్ని మెలకువలు నేర్చుకుంటూ జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారు కస్తూర్బా బాలికలు. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొని వెండి పతకాలను సాధించారు.

మండలంలోని సంగనోనిపల్లి గ్రామానికి చెందిన యువకుడు రాఘవేందర్‌గౌడ్ తను నేర్చుకున్న కరాటే విద్య పది మందికి పంచాలనేది ఆశయంగా నిర్ణయించుకున్నారు. నేడు మహిళలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో బాలికలకు నేర్పితే వారి ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని భావించారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికలకు నేర్పించడానికి అధికారులతో అనుమతి పొందారు. బాలికలకు శిక్షణతో మెలకువలను నేర్పించి వివిధ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించే స్థాయికి వారిని చేర్చారు.



జాతీయస్థాయికి ఎదగాలని : ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచాను. పతకం గెలవడంతో నాలో విశ్వాసం పెరిగింది. రణవిద్యలో మరిన్ని మెలకువలను సాధన చేస్తున్నా. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో చేరుకోవాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాను.

- శ్రీలత, కస్తూర్బా విద్యార్థి



ఆత్మవిశ్వాసం పెరిగింది : కరాటే సాధనతో నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. రణవిద్యతో ఆపద సమయంలో మనల్ని మనం రక్షించుకోవచ్చని నేర్చుకున్నా. కరాటేను విద్యలో ఒక భాగం చేసి శిక్షకులను నియమించాలి. మాస్టర్ శిక్షణలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాన్ని పెంచుకోవడానికి కృషి చేస్తున్నా. ముమ్ముందు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఉంది.

- అంజమ్మ, కస్తూర్బా విద్యార్థిని



భయం పోయింది : మొదట్లో కరాటే అంటే భయం ఉండేది. క్రమంగా సాధన చేస్తుండటంతో భయం తొలగిపోయింది. రణవిద్యలోని బేసిక్స్, ఫైటింగ్ విభాగాలను సాధన చేస్తున్నాను. ఇటీవల తాటికొండలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాధించాను. దీంతో నాలో పోరాట పటిమ పెరిగింది. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో రాణించాలని ఉంది.

-పుష్పలత, కస్తూర్బా విద్యార్థిని

నీటిని సరఫరా చేయాలని వినతి



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వైస్‌ఛైర్మన్, మహిళలు

నారాయణపేట, న్యూస్‌టుడే : పేటలోని 12వ వార్డులో బోరు నీటిని సరఫరా చేయాలని కోరుతూ ఆ వార్డుకు చెందిన ముస్లిం మహిళలు శనివారం పుర కమిషనర్‌కు వైస్ ఛైర్మన్ నందునామాజీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వార్డులో ఒకవైపు బోరు నీటిని సరఫరా చేస్తున్నారని, తాముంటున్న నివాసాలకు వరకు పైప్‌లైన్‌కు వాల్వ్ బిగించి నీటిని సరఫరా చేయాలని కమిషనర్‌ను కోరారు. వార్డుకు 6 రోజులకోసారి మంచినీట సరఫరా జరుగుతోందని, బోరు నీటిని సరఫరా చేస్తే నీటిని తాగేందుకు, బోరు నీటిని ఇతర అవసరాలకు వినియోగిస్తామని కమిషనర్‌కు తెలిపారు. నివాసాలకు నీటిని సరఫరా చేసే మరో పైప్ లైన్ లీకేజీ ఏర్పడి కలుషిత నీటి సరఫరా జరుగుతోందని ఫిర్యాదు చేయడంతో స్పందించిన కమిషనర్ వెంటనే లీకేజీని సరి చేయించాలని పుర ఇంజినీర్ మహేష్‌ను ఆదేశించారు.

రజక గర్జనను జయప్రదం చేయండి

ధన్వాడ, న్యూస్‌టుడే : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో ఆదివారం నిర్వహించే రజక గర్జన సభను జయప్రదం చేయాలని జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ధన్వాడ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కుర్మయ్య, భాస్కర్ కోరారు రజకులను బీసీ ఏ గ్రూపు నుంచి ఎస్సీ తెగలోకి మార్చాలన్న డిమాండ్ సాధన కోసం నారాయణపేట నియోజకవర్గం నుంచి రజకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు

కోయిలకొండ : రజకులను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్‌తో హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల రజక సంఘం అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. తెలంగాణ జిల్లాల్లో శ్రీలక్ష్మి చేపట్టిన పాదయాత్ర ఆదివారంతో ముగించుకొని హైదరాబాద్ సభలో పాల్గొంటారన్నారు. మండలంలోని రజకులందరు అధిక సంఖ్యలో సమావేశానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.

గోదాం స్థల పరిశీలన

ధన్వాడ, న్యూస్‌టుడే : ధన్వాడ గోదాంకు కేటాయించిన స్థలాన్ని శనివారం అధికారులు పరిశీలించారు. స్థల దాతకు పూర్తి స్థాయిలో డబ్బు ముట్టజెప్పడంతో నిర్మాణ పనులకు మార్గం ఏర్పడింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏఈ గౌస్ స్థలాన్ని పరిశీలించి వెంటనే పనులు మొదలు పెట్టాల్సిందిగా సూచించారు. కోఆప్షన్ సభ్యుడు కందనూర్ రహ్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. గోదాంకు చిట్టెం కేశవర్ధన్‌రెడ్డి స్మారక గోదాం అని పేరు పెట్టాలని ఉదయం అఖిలపక్షం, పంచాయతీ తీర్మానం చేసిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి కూడా తీసుకెళ్లి వారి సహకారంతో పూర్తి చేస్తామన్నారు

ప్రతి పాఠాన్ని పునశ్చరణ చేసుకోవాలి

అప్పంపల్లి(మరికల్), న్యూస్‌టుడే : పది పరీక్షలు సమీపిస్తున్నాయి.. ఇప్పటి నుంచే ప్రతి పాఠాన్ని పునశ్చరణ చేసుకోవాలని ఆంగ్ల ఉపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, జిల్లా ధర్మ జాగరణ ప్రముఖ్ లక్ష్మీకాంత్‌రెడ్డి సూచించారు. మండలంలోని అప్పంపల్లి గ్రామస్టేజీ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమయాన్ని వృథా చేయకుండా అత్యధికంగా చదువుకే సమయాన్ని కేటాయించాలన్నారు. శ్రద్ధగా చదువుకుంటే మార్కులు అధికంగా సాధిస్తారని పది పూర్తయిన తర్వాత ఎన్నో అవకాశాలు ఉంటాయని చెప్పారు. సమావేశంలో బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం అపర్ణ, అప్పంపల్లి పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరమ్మ, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీకాంత్‌రెడ్డి

మాలల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

ధన్వాడ, న్యూస్‌టుడే : తెరాస ప్రభుత్వం రాష్ట్రంలో మాలల సంక్షేమాన్ని విస్మరిస్తోందని మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బొదిగెల శ్రీనివాసులు అన్నారు. శనివారం ధన్వాడలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా మాలలను కాకుండా మాదిగలను నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎస్సీ రిజర్వుడు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో మాదిగలకే అగ్రతాంబూలాన్ని పర్యిన ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో వారికి కట్టబెడుతుండటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

వీరంపల్లి (కోయిలకొండ), న్యూస్‌టుడే : రెవెన్యూ దస్త్రాల శుద్ధీకరణ కోసం చేపట్టిన రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సువర్ణరాజు అన్నారు. శనివారం వీరంపల్లి పంచాయతీ పరిధిలోని చన్నాన్‌పల్లిలో రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. మండలంలోని 55వేల సర్వే నంబర్లను పరిశీలించామన్నారు. సర్వేలో తేలిన 7వేల తప్పులను సరిచేయడం జరిగిందన్నారు. సరి చేసిన సర్వే ఖాతాల వివరాలను ఆయా పంచాయతీల్లో రైతుల తెలుసుకోవడానికి ఏర్పాటు చేస్తామని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి భవ్యానాయక్, వీఆర్వో, రైతులు పాల్గొన్నారు.

దైవచింతన అలవర్చుకోవాలి

ధన్వాడ, న్యూస్‌టుడే : స్థానిక అలుగు ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో తితిదే ధార్మికోపన్యాసాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం రాములుగౌడ్, శ్రీశైలం ధార్మికోపన్యాసం చేశారు. ఆలయాల సందర్శన, ఉపవాసాలు దైవచింతనతో కలిగే ప్రయోజనాలను వివరించారు. కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి నారాయణ, సభ్యులు లక్ష్మయ్య, వెంకటయ్య, వెంకటన్న పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

మరికల్, న్యూస్‌టుడే : ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ నందు నిరుద్యోగ యువకులకు 8 నుంచి మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ శివశంకర్ తెలిపారు. శిక్షణకు 8వ తరగతి నుంచి డిగ్రీ, ఐటీఐ ఇంటర్ ఒకేషనల్ వరకు చదువుకున్న వారందరు అర్హులని చెప్పారు. ఆసక్తి ఉన్న యువకులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, స్థానిక, ఆదాయం, చదువుకు సంబంధించిన ధ్రువపత్రాలు, రెండు ఫొటోలు తీసుకుని ఎన్ఏసీ కార్యాలయం బండమీదిపల్లి, మహబూబ్‌నగర్ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9848274397, 9492766513 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఆకట్టుకున్న నమూనా పోలింగ్

నారాయణపేట, న్యూస్‌టుడే : పేటలోని హంస వాహిని తెలుగు మాధ్యమ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు నమూనా పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వరుసలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ, ప్రచారం తదితర కార్యక్రమాలను నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనంత్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్‌గణప, పాఠశాల కార్యదర్శి రాజేష్, సంతోష్, ఉపాధ్యాయబృందం సుజాత, శ్రీలత, రాధిక బబిత, అనిల్, నర్సిములు పాల్గొన్నారు.




హంస వాహిని పాఠశాలలో మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

దోపిడీ విధానాలను వ్యతిరేకిద్దాం : విరసం

నారాయణపేట పట్టణం,న్యూస్‌టుడే : దేశంలో దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని విప్లవ రచయితల సంఘం సభ్యురాలు హైమావతి పేర్కొన్నారు. 13,14 తేదీల్లో జిల్లా కేంద్రం క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో 26వ మహాసభ గోడపత్రికను శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విరసం సిటీ యూనిట్ సభ్యుడు రమేష్, తరుణ్, సాయి, శ్రీదేవి, విక్రమ్ బాలప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

తెరపై ఈనాడు



నారాయణపేట, న్యూస్‌టుడే :

మహేశ్వర 35 ఎంఎం: 2 కంట్రీస్

మనోహర్ 70 ఎంఎం: హలో

బాబా 70 ఎంఎం : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

నారాయణపేట టౌన్	అవినీతి నిరోధక శాఖ : 9440446143;	వాటర్ వర్క్స్: 282430	గ్యాస్ ఏజెన్సీ : 282462	ఎమ్మార్వో ఆఫీస్ : 282534	పోలీస్ స్టేషన్ రూరల్: 271633; టౌన్: 272233	మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091	అగ్రికల్చరల్ ఆఫీస్ : 282349
ఫైర్ స్టేషన్ : 101	విద్యుత్ ఎంక్వయిరీ : 282548	ప్రభుత్వాసుపత్రి : 282354	అంబులెన్స్ నెం: 108, 283664	ఆర్టీసీ ఎంక్వయిరీ: 08506-282331	పోలీస్ కంట్రోల్ రూం: 100	ఎంపీడీవ ఆఫీస్ నెం: 282531	

నారాయణపేట



రెండో విడత గ్రామసభలు

దామరగిద్ద, న్యూస్‌టుడే : భూప్రక్షాళనలో భాగంగా సోమవారం నుంచి దామరగిద్ద మండలంలో రెండో విడత గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు బాలాజీ తెలిపారు. గ్రామ సభల్లో రైతులకు భూ రికార్డులు సరిచేసిన 1బీ పత్రాలు అందిస్తామని ఆయన చెప్పారు. 1బీ పత్రాల్లో పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని సరిచేస్తామన్నారు.

ప్రత్యేక తరగతులతో పదను

ఇంటర్‌లో మెరుగైన ఫలితాలకు కృషి


ప్రత్యేక తరగతుల్లో చదువుకుంటున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, నారాయణపేట పట్టణం

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గత వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. గత విద్యా సంవత్సరం కంటే ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించేందుకు క్రాస్ కోర్సు, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ప్రతి సబ్జెక్టుపై ప్రతిరోజు ఓ పరీక్ష నిర్వహించి విద్యార్థుల్లో పరీక్షలనే భయాన్ని పారదోలి ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు అధ్యాపకులు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉంటుందనే అపవాదును తొలగించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నారు.

ప్రతి సబ్జెక్టులో విద్యార్థుల ప్రతిభను మెరుగుపర్చడంతో పాటు పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు రోజు వారి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పాఠ్యాంశాల సిలబస్‌ను గత నెలలో పూర్తి చేసి అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను విద్యార్థులకు మరోసారి బోధిస్తూనే వారికి ప్రతిరోజూ ఒక పాఠ్యాంశంపై ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నారు. సోమవారం గణితం ఏ, వృక్షశాస్త్రం, రాజనీతిశాస్త్రం, మంగళవారం గణితం-బి, జంతుశాస్త్రం, చరిత్ర, సాంఖ్యకశాస్త్రం, బుధవారం భౌతిక, అర్థశాస్త్రం, గురువారం రసాయన శాస్త్రం, ఆంగ్లం, శుక్రవారం ఆంగ్లం, శనివారం తెలుగు, హిందీ, ఊర్దూ పాఠ్యాంశాలను ప్రత్యేకంగా బోధిస్తున్నారు. దీంతోపాటు ప్రతి రోజు ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 3.30 నుంచి 5గంటల వరకు చదివిస్తున్నారు. సాయంత్రం నిర్వహించిన పరీక్షలో మార్కులు తక్కువగా వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి చదివిస్తున్నారు.

వందశాతం మార్కులు సాధించేందుకు :



గత విద్యా సంవత్సరంలో ప్రత్యేక తరగతులు లేకపోయినా గణితశాస్త్రంలో 75 మార్కులకు 74 మార్కులు సాధించా. ద్వితీయ సంవత్సరంలో సైతం గణితంతోపాటు ప్రతి సబ్జెక్టులోనూ వందశాతం మార్కులు సాధించేందుకు కృషి చేస్తున్నా. ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదువుతున్నా. ప్రత్యేక తరగతులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

- షాహిద కౌసర్, ద్వితీయ సంవత్సరం, పేట

ఆత్మవిశ్వాసం పెరిగింది..:



కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులతో అధిక మార్కులు సాధిస్తామనే ఆత్మవిశ్వాసం ఏర్పడింది. ప్రతిరోజు పాఠ్యాంశాలపై పరీక్షల నిర్వహణతో చదవుపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నా. అధిక మార్కులు సాధించేందుకు కృషిచేస్తున్నా.

- ఎం.నర్సింహులు, విద్యార్థి, నా.పేట

ప్రైవేటుకు దీటుగా ఫలితాల సాధన :



విద్యార్థుల్లో చదవాలనే ఆసక్తి పెంచేందుకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులకు తల్లిదండ్రులు సైతం సహకరిస్తుండటంతో తరగతులకు వస్తున్నారు. గతేడాది కంటే మెరుగైన ఫలితాలు అధ్యాపకుల సాయంతో సాధించేందుకు కృషి చేస్తున్నాం.

- ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల

పేదలకు రెండు పడకగదుల ఇళ్లు ఇవ్వాలి : టీమాస్


కాలనీ వాసులతో సమస్యలను తెలుసుకుంటున్న సాగర్

నారాయణపేట పట్టణం,న్యూస్‌టుడే : రాష్ట్రంలో అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల (టీమాస్) రాష్ట్ర నాయకులు టి.సాగర్ అన్నారు. శనివారం పేటలోని బీసీ కాలనీ, బాపునగర్‌లో పర్యటించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజులకు ఒకసారి తాగునీరు వస్తోందన్నారు. కాలనీల్లో వెనుకబడ్డ బుడగ జంగాలు, నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూం మంజూరు కాలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కళాకారులకు ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయడం లేదని టీమాస్ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బల్‌రాం, వెంకటేష్, సూర్యకాంత్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దామరగిద్ద ఎంపీడీవోగా సందీప్‌కుమార్

దామరగిద్ద, న్యూస్‌టుడే : దామరగిద్ద ఎంపీడీవోగా సందీప్‌కుమార్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు మద్దూర్ ఎంపీడీవో సిద్రామప్ప దామరగిద్ద ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా వ్యవహరించారు. సూర్యాపేటకు చెందిన సందీప్ కుమార్‌కు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సిద్రామప్ప బాధ్యతలు అప్పగించారు. రెగ్యులర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడంతో మండలంలో పనులు చురుగ్గా సాగే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ధన్వాడ : ధన్వాడ, కంసాన్‌పల్లి గ్రామాల మధ్య తారురోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కంసాన్‌పల్లి వరకు ఈ రహదారి మెటలింగ్, తారు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 1.10 కోట్ల నిధులను కేటాయించింది. మెటలింగ్ పనులు పూర్తి చేసి రెండు రోజులుగా తారు పనులు మొదలు పెట్టారు. ఈ పనులు పూర్తి కాగానే గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులు చేపడుతామని ఏఈ విజయభాస్కర్ తెలిపారు.

మిగిలిన భూమిని కళాశాలకు అప్పజెప్పాలి : ఎస్ఎఫ్ఐ

నారాయణపేట పట్టణం : స్థానిక డిగ్రీ కళాశాలను ప్రభుత్వం పరం చేయడం సంతోషదాయకమని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నరహరి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థుల పోరాటాలతోనే కళాశాల ప్రభుత్వపరం అయిందని ఇది విద్యార్థులు సాధించిన విజయమని పేర్కొన్నారు. కళాశాలకు చెందిన 14 ఎకరాల భూమిని అప్పజెప్పాలన్నారు. కళాశాలకు చెందిన భూమి, ఆస్తులను అప్పగించకపోతే ఉద్యమిస్తామని పేర్కొన్నారు. రాజవర్ధన్, రామకృష్ణ పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రలో విద్యార్థులు

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని బోయిన్‌పల్లి తండాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞానయాత్రకు వెళ్లారు. యాత్రలో భాగంగా హైదరాబాద్‌లోని సాలర్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ, చార్మినార్, లుంబిని పార్కు, ఎన్టీఆర్ గార్డెన్, ఐ మాక్స్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాలను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.


యాత్రలో పాల్గొన్న విద్యార్థులు

నేడు ఓపెన్ డిగ్రీ తరగతులకు సెలవు

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహించే తరగతులకు ఆదివారం సెలవు ప్రకటించినట్లు అధ్యయన కేంద్రం సమన్వయకర్త నారాయణగౌడ్ తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులకు రెండో సెమిస్టర్ సిలబస్‌కు సంబంధించిన పుస్తకాలు అధ్యయన కేంద్రానికి రాలేదని దీంతో ఆదివారం రోజు తరగతులు నిర్వహించడం లేదని విద్యార్థులు గమనించాలని ఆయన తెలిపారు.

ఆలయ నిర్మాణానికి చేయూత

ధన్వాడ, న్యూస్‌టుడే : ధన్వాడలో మార్కెట్ గోదాం నిర్మాణ స్థల సేకరణకు సంబంధించి చివరి విడత నిధులను భూముల యజమానులకు అందజేశారు. సర్పంచి ఇందిర అధ్యక్షతన శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సేకరించిన మూడెకరాల భూ యజమానులైన కృష్ణయ్య, కేశవులు, బాలయ్యకు చివరి విడత నిదులైన రూ. 1.05 లక్ష చెక్కును అందజేశారు. ఈ డబ్బులను ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవరెడ్డి అందజేస్తూ గోదాంకు దివంగత చిట్టెం కేశవర్ధన్‌రెడ్డి పేరును పెట్టాలని సూచించారు. దీనికి అఖిలపక్ష నాయకులు ఒప్పుకొని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా గజ్జలమ్మ ఆలయ నిర్మాణానికి కూడా చేయూత నివ్వాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్ఎంపీపీ రాంచంద్రయ్య, ఎంపీటీసీ మల్లయ్య, రహ్మాన్‌ఖాన్, ఉప సర్పంచి నరేష్, దామోదర్‌రెడ్డి, గ్రామ పెద్దలు అబ్దుల్‌రహ్మాన్, గుర్నాథ్‌రెడ్డి, ఉదయభాను, ఉమేష్‌కుమార్, గోవర్ధన్‌గౌడ్, సురేందర్, ఎర్రప్ప, బాల్‌రాజు, చింతన్ పూవు నర్సింహులు, చంద్రయ్య పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న మాధవరెడ్డి తదితరులు

కిశోర బాలికల సమావేశం

ధన్వాడ : స్థానిక ఎన్టీఆర్ కాలనీలో శనివారం సాయంత్రం కిశోర బాలికల సమావేశం నిర్వహించారు. ఇటీవల అంగన్‌వాడీల పరిధిలోని కిశోర బాలికలతో కమిటీలు ఏర్పాటు, నాయకురాలికి చరవాణీని అందజేసిన విషయం విదితమే. వీరు ప్రతి శనివారం సమావేశమై మరుసటి రోజు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంది. ఇందులో భాగంగా సమావేశమైన బాల బాలికలు స్థానిక సింపుల్‌నికాల్వ రహదారిని శుభ్రం చేయాలని తీర్మానం చేశారు. కమిటీ సభ్యులు అలివేలు, బబిత, అనూష, దివ్యభారతి, శివాని, సందీప్, సాయి, సంపత్, అరవింద్, గోవింద, అంగన్‌వాడీ కార్యకర్త భూదేవి పాల్గొన్నారు.

గణిత పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణితశాస్త్ర పరీక్షలో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. గణిత ఫోరం మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ప్రతిభ పరీక్షలో పేట కాకతీయ ఉన్నత పాఠశాల విద్యార్థులు నితిన్‌తేజ, లహరి, అఖిల్ డివిజన్ స్థాయి మొదటి బహుమతి, భార్గవి, సాయిఉమాశంకర్ రెండో బహుమతి అందుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, భాస్కర్, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీలత డివిజన్ స్థాయి రెండో బహుమతి సాధించారు.



అవార్డులతో విద్యార్థులు

నేరస్థుల వివరాల సేకరణకు యాప్ : వనపర్తి ఎస్పీ



టీఎస్‌సీవోపీ యాప్‌పై పోలీసులకు శిక్షణ ఇస్తున్న ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : పాత నేరస్థులపై నిఘా ఉంచేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు టీఎస్‌సీవోపీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారని, దాని ద్వారా జిల్లాలోని పాత వారి కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా పోలీసు పర్యవేక్షణాధికారి రోహిణీ ప్రియదర్శిని ఆదేశించారు. శనివారం యాప్‌పై పోలీసులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పాత నేరస్థులు, నేరాలకు అలవాటు పడిన వారిపై రాష్ట్రస్థాయిలో ప్రత్యేక నిఘా ఉంచడానికి వారి, బంధువుల వివరాలులు, ఫోన్ నంబర్లను సాంకేతికపరంగా సేకరించడానికే ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ఆమె తెలిపారు. నేరాలను కట్టడి చేయడానికి, నేరస్థులను వెంటనే గుర్తించి కేసుల నమోదుకు ఈ యాప్ పనిచేస్తుందన్నారు. జిల్లాలోని ఆయా ఠాణాల పరిధిలో పాత నేరస్థులు, దొంగలు, రౌడీషీటర్లు, హత్యాయత్న కేసుల్లోని నేరస్థులను, బంధువుల వివరాలను యాప్ ద్వారా సేకరించి పోలీసులకు ప్రత్యేక శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో కొత్తకోట సీఐ సోమ్‌నారాయణసింగ్, ఎస్బీ సీఐ సురేందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో చాగాపురం విద్యార్థి



విద్యార్థి నరేష్‌ను అభినందిస్తున్న జీహెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చాగాపురం (ఇటిక్యాల), న్యూస్‌టుడే : ఓజోన్ పొర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రతిభా పోటీలలో చాగాపురం విద్యార్థి నరేష్ రాష్ట్రస్థాయిలో మొదటిస్థానంలో నిలిచి ప్రతిభ చాటినట్లు జీహెచ్‌ఎం నర్సింహస్వామి తెలిపారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు గతేడాది సెప్టెంబర్ 16న ఓజోన్ పొర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, నినాదాల పోటీలను నిర్వహించారు. వాటి ప్రతులను జిల్లా విద్యాశాఖకు అందజేయగా అక్కడి నుంచి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు పంపించారు. ఓజోన్ పొర పరిరక్షణ నినాదాలకు చాగాపురం పదో తరగతి విద్యార్థి నరేష్ రాసి పంపిన నినాదాలు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిపాయి. నరేశ్‌కు కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి రూ.10 వేల చెక్కును పంపించినట్లు ప్రధానోపాధ్యాయులు వివరించారు. చెక్కుతో పాటు ప్రశంసా పత్రంను ఈ నెల 9 వ తేదీన రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు అందజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

28, 29, 30 తేదీల్లో పల్స్‌పోలియో

ఎస్‌ఎంవో రాఘవేందర్ పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి రాఘవేందర్‌పాటిల్

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : ఈనెల 28, 29, 30వ తేదీల్లో పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సర్వీలెన్స్ మోడల్ అధికారి రాఘవేందర్‌పాటిల్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే సూపర్‌వైజర్లతో జిల్లా వైద్యారోగ్యాధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో శ్రీనివాసులుతో కలిసి సమీక్షించి మాట్లాడారు. 28వ తేదీన బూత్‌ల వారీగా జిల్లాలోని ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రమైనా, ప్రభుత్వ పాఠశాల ల్లోనైనా ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్, విద్యావలంటీర్లు ఉదయం 7గం.ల నుంచి సాయంత్రం 5 వరకు పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. 29న ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి అందించాలన్నారు. 30న బస్సు సౌకర్యంలేని గ్రామాలకు వెళ్లి పోలియో చుక్కలు వేయాలన్నారు. 27న జిల్లా కేంద్రంతోపాటు ప్రతి మండల కేంద్రంలో విద్యార్థుతో పల్స్‌పోలియో కార్యక్రమం గురించి ఊరేగింపులు నిర్వహించాన్నారు. సమావేశంలో డీఐవో జె.శ్రీనివాసులు, ఎస్వో కొమ్ములయ్య, హెచ్‌వో మద్దిలేట్టి, సూపర్‌వైజర్లు దామోదర్, దేవేందర్, చంద్రయ్య, రవీందర్, కేశవులు, మహేష్ పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలి : డీపీవో



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న వీరబుచ్చయ్య

వనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామాల్లో 14వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనకు అనుగుణంగా ఖర్చు చేయాలని డీపీవో వీరబుచ్చయ్య అన్నారు. శనివారం డీపీవో కార్యాలయంలో పెద్దమందడి, ఖిల్లాగణపురం మండలాలకు చెందిన ఈవోఆర్డీలు, గ్రామకార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రోజూ ఇంటి, నీటి పన్నులను వసూలు చేయాలన్నారు. వసూలు చేసిన పన్నులను వారానికోసారి ఎస్టీవో జమ చేయాలన్నారు. వ్యాపార పన్నులను వసూలు చేయాలన్నారు. వివరాలను ఇన్‌స్టాల్ నామా, జననం, మరణం, వివాహాల రిజిస్టర్లను రాయాలన్నారు. ప్రతి ఇంటికి చెత్తబుట్టలను పంపిణీ చేయాలన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద చెత్తకుండీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామపంచాయతీలను ఎప్పటికప్పుడు ఈవోఆర్డీలు తనిఖీ చేయాలన్నారు. గ్రామాల్లో కొత్తగా నిర్మించే ఇళ్లకు గ్రామపంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. చెట్టుచెట్టుకు నీరు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మురికికాల్వల నుంచి సేకరించిన చెత్తను ట్రైసైకిళ్ల ద్వారా డంపింగ్‌యార్డుకు తరలించాలన్నారు. ప్రియాసాఫ్ట్, ఎన్‌పీపీ, ఇంటి పన్ను తదితర వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో పెద్దమందడి ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఖిల్లాగణపురం ఈవోఆర్డీ వినోద్‌గౌడు, ఆయా మండలాల గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్ర రాజధానికి ఏసీ బస్సు ప్రారంభం



బస్సు వద్ద ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : జిల్లా ఏర్పాటయ్యాక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం వనపర్తి నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు ఏసీ బస్సును మంజూరు చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో శాసనసభ్యుడు చిన్నారెడ్డితో కలిసి బస్సును ప్రారంభించి మాట్లాడారు. ఫిబ్రవరిలో ఎంవీఐ కార్యాలయ ప్రారంభానికి వచ్చిన మంత్రి మహేందర్‌రెడ్డిని.. జిల్లాకు రెండు ఏసీ బస్సులు మంజూరు చేయాలని కోరామన్నారు. మంత్రి ఒక బస్సును మంజూరు చేశారని తెలిపారు. జిల్లాలో బస్సుల కొరత ఉందని, భవిష్యత్తులో డిపోనకు ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ సర్వీసులనూ ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బి.లక్ష్మయ్య, పురపాలక సంఘం అధ్యక్షుడు రమేశ్‌గౌడు, కౌన్సిలర్లు వాకిటి శ్రీధర్, లోక్‌నాథ్‌రెడ్డి, గట్టుయాదవ్, కృష్ణబాబు తెరాస మీడియా సెల్ ఇన్‌ఛార్జి యోగానంద్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్య, కమర్ మియా, కిరణ్‌కుమార్, ధనలక్ష్మి, బాబా, నందిమళ్ల శ్యాం, బ్రహ్మంచారి, రాగి వేణు, వెంకటేశ్ పాల్గొన్నారు.

జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ నిధులపై సమీక్ష

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్ నిధుల వినియోగంపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ సహాయకులు, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం ఉమ్మడి జిల్లా అకౌంట్స్ అధికారి నాగరాజుతో కలిసి జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి శ్రీనివాసులు సమీక్షించారు. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌కు సంబంధించిన బడ్జెట్ ఉపయోగించుకుంటున్న విధానం, నిధుల ఖర్చు, మిగులుపై సీనియర్, జూనియర్ సహాయయుల నుంచి ఆరా తీశారు. పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు సంబంధించిన అన్ని లావాదేవీలు ఆన్‌లైన్లోనే జరిగేలా చూడాలన్నారు. ఎన్‌ఆర్‌హెచ్‌ఎం ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంక్షేమ పథకాల ద్వారా వచ్చే ప్రోత్సాహకాలను లబ్ధిదారులకు ఆన్‌లైన్లోనే అందిస్తున్నామని నాగరాజు తెలిపారు. సమావేశంలో సీనియర్ సహాయకుడు నుస్రత్‌అలి, శేఖర్, శ్రీను, వెంకటేశ్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు మరిన్ని గోదాముల నిర్మాణాలు

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల శామ్యూల్

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందజలో ఉందని, అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలకు అవసరమైన మేర గోదాంలను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల శామ్యూల్ అన్నారు. శనివారం గద్వాల మండలం పుటాన్‌పల్లి వద్ద ఉన్న ప్రైవేటు గోదాంలను పరిశీలించారు. అనంతరం గద్వాలలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్‌డబ్ల్యూఎస్ గోదాంలు 3 లక్షల మెట్రిక్ టన్నులు సామర్థ్యం, మార్కెట్లలో 18 లక్షల మెట్రిక్ టన్నులు, సీడబ్లూసీ గోదాంలు 4 లక్షల మెట్రిక్ టన్నులు, ఎఫ్‌సీఐ గోదాంలు 4 లక్షల మెట్రిక్ టన్నులు, ప్రైవేటు గోదాంలు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గి ఉన్నాయనిఅన్నారు. కొత్తగా నల్గొండ, పాల్వంచ, జగిత్యాల వద్ద కొత్తగా 38 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాంలను నిర్మిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గోదాం నిర్మాణాలలోనూ అన్యాయం చేశారని, ఏపీలోని 13 జిల్లాలో 13 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మాణాలు చేశారు. తెలంగాణలోని 10 జిల్లాలో కేవలం 2 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం మాత్రమే ఉండేలా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. గోదాంల వద్ద మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా మార్చేందుకు ఇప్పటికే రూ. 7 కోట్లు ఖర్చు చేశాం. పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్‌ఐని అమలు చేయాలని హెచ్‌ఎన్‌టీ కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 8.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశామన్నారు. ప్రజలు కేసీఆర్ పాలనకు మద్ధతుగా ఉన్నారని ప్రతిపక్షాల ఆశలు ఎండమామిగానే మిగిలిపోతాయని చెప్పారు. సమావేశంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమోహన్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ సుభాన్ పాల్గొన్నారు.

కల్తీకల్లు విక్రయిస్తే చర్యలు



సదస్సులో మాట్లాడుతున్న మధు

వనపర్తి న్యూటౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో ఎవరైనా కల్తీకల్లు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ఎక్సైజ్ వలయాధికారి కార్యాలయంలో కల్లుగీత కార్మికులు, గౌడ సంఘాల నాయకులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఎవరూ కల్లును కల్తీ చేసి అమ్మరాదని హెచ్చరించారు. చెట్ల నుంచి తీసిన స్వచ్ఛమైన దాన్నే విక్రయించాలన్నారు. స్వచ్ఛమైన కల్లును విక్రయించేలా గౌడ సంఘాలు చూడాలన్నారు. కల్తీకల్లు విక్రయించి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదన్నారు. కార్యక్రమంలో సీఐ వేణుకుమార్, పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడు, గౌడ సంఘాల సభ్యులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయికి ఎదిగేలా ప్రోత్సాహం

జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ వెల్లడి

ఉత్సాహంగా కేజీబీవీ క్రీడా అకాడమీల ఛాంపియన్‌షిప్ పోటీలు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : బాలికల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారిణులుగా తీర్చిదిద్దేందుకు ఈ అకాడమీలు నెలకొల్పినట్లు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. శనివారం జడ్పీ మైదానంలో జిల్లాలోని 5 కేజీబీవీ అకాడమీల పరిధిలో నిర్వహించిన ఒకరోజు క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. హన్వాడ, నవాబుపేట, ధన్వాడ, సీసీకుంట, మాగనూరులోని కేజీబీవీల్లోని 6 నుంచి 8వ తరగతి వరకు బాలికలకు పలు క్రీడాంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా ప్రోత్సాహం అందించామన్నారు. వారంతా జిల్లా స్థాయిలో పాల్గొనేందుకు రావడం ఆనందదాయకంగా ఉందన్నారు. బాలికల అకాడమీలు సత్ఫలితాలిస్తే త్వరలో బాలుర అకాడమీలను నెలకొల్పుతామన్నారు. ఒలింపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలికలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీఈవో సోమిరెడ్డి, డీవైఎస్‌వో టీవీఎల్ సత్యవాణి, కేజీబీవీల ప్రత్యేక అధికారి ఆస్రాఖాద్రి, వ్యాయామ ఉపాధ్యాయులు, శిక్షకులు పాల్గొన్నారు. 5 కేజీబీవీల క్రీడాకారిణీలు రంగురంగుల దుస్తులతో క్రీడా కవాతు నిర్వహించగా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. వీరికి బాలుర కళాశాల మైదానంలో పరుగులు, జడ్పీ మైదానంలో ఫ్లెక్సిబిలిటీ తదితర పోటీలు నిర్వహించారు.



హాజరైన కేజీబీవీ అకాడమీల బాలికలు


ధన్వాడ కేజీబీవీ జట్టుకు జ్ఞాపిక బహూకరిస్తున్న మహబూబ్‌నగర్ పురపాలిక ఛైర్‌పర్సన్ రాధ

● కేజీబీవీ క్రీడా అకాడమీల ఛాంపియన్ షిప్ పోటీల్లో ధన్వాడ కేజీబీవీ బాలికలు అన్ని విభాగాల్లో ఉత్తమంగా రాణించి 28 పాయింట్లు సాధించారు. 27 పాయింట్లతో మాగనూరు కేజీబీవీ బాలికలు రెండో స్థానంలో నిలిచారు. 14 పాయింట్లతో హన్వాడ, సీసీకుంట కేజీబీవీలు మూడో స్థానంలో నిలవగా 7 పాయింట్లతో నవాబుపేట కేజీబీవీ నాల్గో స్థానంలో నిలిచింది. శనివారం సాయంత్రం విజేత జట్లకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధ జ్ఞాపికలు బహూకరించారు. కేజీబీవీల శిక్షకులు రమణ, గోపాలం, ఖలీల్, చెన్నవీరయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు. 100మీ. పరుగులో బిందు (ధన్వాడ), పల్లవి (సీసీకుంట), భారతి (ధన్వాడ) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 200మీ. పరుగులో బిందు (ధన్వాడ), రేణుక (మాగనూరు), స్వాతి (సీసీకుంట), 800మీ. పరుగులో భూమిక (ధన్వాడ), జ్యోతి (మాగనూరు), మనీషా (మాగనూరు) మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు.

ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు : జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బీసీ విద్యార్థుల నుంచి ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 ఏడాదికి సంబంధించిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. కొత్త వారు, పునరుద్ధరణకు అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. www.telangana.epass.gov.in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నెలాఖరు వరకు గడువుందని, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు.

సీపీఎస్ విధానం రద్దు అయ్యేవరకు పోరాటం

వీరన్నపేట (మహబూబ్‌నగర్) : కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం రద్దు అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి తెలిపారు. ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించే ధర్మ దీక్ష గోడపత్రికలను డీఈవో సోమిరెడ్డితో కలిసి శనివారం డీఈవో కార్యాలయంలో విడుదల చేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రం నుంచి పెద్ద ఎత్తున సీపీఎస్ ఉద్యోగులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. రాజశేఖర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి రాష్ట్ర బీఎస్ఎన్ఎల్ కబడ్డీ జట్టుకు కోచ్‌గా జిల్లావాసి

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న అఖిల భారత బీఎస్ఎన్ఎల్ కబడ్డీ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జట్టుకు కోచ్‌గా జిల్లావాసి నియమితులయ్యారు. మహబూబ్‌నగర్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఎం.ఎ.సలాం ఉమ్మడి రాష్ట్ర జట్టుకు కోచ్‌గా వ్యవహరించనున్నారు. కోచ్‌గా నియామకమైన సలాంను కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.శాంతికుమార్, కేబీ శ్రీరాములు అభినందించారు.


ఎంఏ సలాం

పిల్లలమర్రి సస్యరక్షణపై అటవీశాఖకు స్పష్టత

మహబూబ్‌నగర్ గ్రామీణం : పిల్లలమర్రి సస్యరక్షణపై పర్యటకశాఖ నుంచి అటవీశాఖకు స్పష్టత వచ్చింది. మొత్తం పర్యటకశాఖ పరిధినే తమ స్వాధీనంలోకి తీసుకోవాలా లేక పిల్లలమర్రి వృక్షం వరకే స్వాధీనం చేసుకుని సస్యరక్షణ చర్యలు చేపట్టాలా అనే అంశంపై ఇన్ని రోజులు స్పష్టత లేక అటవీశాఖ అధికారులు మల్లగుల్లాలు పడ్డారు. 'సమన్వయ లోపం పిల్లలమర్రికి శాపం' శీర్షికన ఈ నెల 5న 'ఈనాడు'లో ప్రచురితమైన నేపథ్యంలో పర్యటక శాఖ అధికారి పాండురంగారావు శనివారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తో సమావేశం అయ్యారు. పిల్లలమర్రి వద్ద తాజా పరిస్థితిని వివరించారు. పిల్లలమర్రి వృక్షం వరకు అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకొని తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలంటూ కలెక్టర్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పర్యటక శాఖ ద్వారా స్పష్టత రావడంతో అటవీశాఖ క్షేత్ర అధికారి జాకీరుద్దీన్ పిల్లలమర్రి వృక్షం ముఖద్వారం గేటు తాళాలు తీసుకెళ్లినట్లు పర్యటకశాఖ సిబ్బంది తెలిపారు. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారి గంగిరెడ్డి ధ్రువీకరించారు. పిల్లలమర్రి వృక్షం వరకు స్వాధీనం చేసుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు తమశాఖకు ఆదేశాలు వచ్చాయన్నారు. వెంటనే సస్యరక్షణ చర్యలు మొదలు పెడతామన్నారు.



దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోలో మెరుగైన వైద్యం

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ రాజేంద్రనగర్ ప్రాంతంలో పాజిటివ్ హోమియోపతి క్లినిక్ శాఖను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. పాజిటివ్ హోమియోపతి విభాగం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పురపాలక ఛైర్‌పర్సన్ రాధ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించి కూడా హోమియోపతిలో వైద్య సేవలు ఉన్నాయని అన్నారు. పాజిటివ్ హోమియోపతి ఛైర్మన్ ఎ.ఎం.రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచితంగా సలహాలు, సూచనలు అందిస్తామని చెప్పారు. గ్యాస్ట్రిక్, సంతానసాఫల్యత తదితర విభాగాల్లో సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో పురపాలక వైస్ ఛైర్మన్ రాములు, కౌన్సిలర్ కృష్ణమోహన్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్ గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటయ్య, జిల్లా ఆస్పత్రి విశ్రాంత పర్యవేక్షకులు డా.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

S.NO	పేరు/అడ్రస్	మోడల్	Reg.No
1	జంగయ్యగౌడ్, H.No: 5-15/5, లింగాల రోడ్ అచ్చంపేట నాగర్‌కర్నూల్ జిల్లా, పిన్: 509375	2010 మోడల్, న్యూహాలెండ్ 3230, ఇంజన్ మాత్రమే	AP22AD 1164
2	కొంపల్లి కిరణ్, H.No 1-14 పెనిమిళ్ళ గ్రా॥, ఉప్పునుంతల మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా పిన్ 509375	2009 మోడల్, మహీంద్రా 475DI భూమిపుత్ర, ఇంజన్ మాత్రమే	AP 22S 0588
3	కొత్త చంద్రశేఖర్‌రెడ్డి H.NO 2/81, పెనిమిళ్ళ గ్రా॥ ఉప్పునుంతల మం, నాగర్‌కర్నూల్ జిల్లా, పిన్: 509376	2009 మోడల్, మహీంద్రా 475DI సర్‌పంచ్, ఇంజన్ మాత్రమే	AP22S1336

జిల్లా జైలును పరిశీలించిన న్యాయమూర్తి


మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం జిల్లా జైలును జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ విద్య పరిశీలించారు. జైలులోని పరిస్థితులు, ఖైదీలకు కల్పిస్తున్న వసతులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో కొద్ది సేపు వారి సమస్యల గురించి మాట్లాడారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం, నీటిని పరిశీలించారు. అనంతరం చిల్డ్రన్ హోమ్‌ను సైతం న్యాయమూర్తి పరిశీలించారు.

18 నుంచి పల్లెపల్లెకు తెదేపా

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెదేపా అధిష్ఠానం సూచించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆయన 'న్యూస్‌టుడే'తో చరవాణిలో మాట్లాడుతూ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి గరికపాటి మోహన్‌రావు సూచన మేరకు ఈ నెల 11న మహబూబ్‌నగర్‌లో తెదేపా సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, 18వ తేదీ నుంచి పల్లెపల్లెకు తెదేపా కార్యక్రమం నిర్వహించనున్నామని చెప్పారు.

నిత్య యువకుడీ.. నారాయణుడు

- ఏకధాటిగా 36 సంవత్సరాలు సర్పంచి
- 102 ఏళ్లు వచ్చినా.. తగ్గని చురుకుదనం
- గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమంపైనే ధ్యాస
- యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న శతాధిక వృద్ధుడు



1985లో నారాయణగౌడ్ చొరవతో ఏర్పాటైన కాలనీ

'యువకుల్లారా లేవండి.. నిస్సత్తువ వీడండి.. కొత్త శక్తిని నింపుకోండి.. దేశసేవకు కదలండి' అని స్వామి వివేకానంద పిలుపునిచ్చారు. యువకులు ఉత్తేజంగా ఉంటూ దేశానికి, ప్రజలకు సేవ చేయాలని పరితపించేవారు. నేటి తరం యువకులు ఉన్నత చదువులు, ఉపాధి అంటూ పరుగులు తీస్తున్నారు. మరికొందరేమో దుర్వ్యసనాలకు బానిసవుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకొంటున్నారు. ప్రజాసేవ చేసే విషయాన్ని మాత్రం విస్మరిస్తున్నారు. కల్వకుర్తి మండలానికి చెందిన ఓ శతాధిక వృద్ధుడు మాత్రం ప్రజాసేవే పరమావధిగా ముందుకెళ్తున్నారు. గ్రామానికి దీర్ఘకాలంపాటు సర్పంచిగా కొనసాగిన ఆ శతాధిక వృద్ధుడు పదవి నుంచి దిగిపోయినా.. ఇప్పటికీ ప్రజల సంక్షేమాన్ని, తన గ్రామ అభివృద్ధిని మాత్రం మరచిపోవడం లేదు. ఇప్పటికీ నిత్యయువకుడిగా సొంతూరు ప్రగతికోసం పరితపిస్తూ నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

- న్యూస్‌టుడే, కల్వకుర్తి

వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన నారాయణగౌడ్ అనే వ్యక్తి 1916లో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆ సమయంలో రజాకార్లు గ్రామస్థులను పెట్టే బాధలను చూసి ప్రజలను వారి విముక్తి నుంచి కాపాడాలని చిన్ననాటి నుంచి అనుకొనే వారు. దీంతో మధ్యలో ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చినా.. తండ్రి వద్దనడంతో గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించారు. ఇలా. . రాచూర్ గ్రామానికి మొదటి సారిగా 1959లో జరిగిన ఎన్నికలో గ్రామస్థులంతా నారాయణ్‌గౌడ్‌ను సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అప్పటి నుంచి ఆయన గ్రామాభివృద్ధికి పాటుపడ్డారు. గ్రామానికి ఆయన చేస్తున్న సేవలు, ప్రజల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాల కారణంగా అప్పటి(1959) నుంచి 1995 వరకు నారాయణగౌడ్ సర్పంచిగా కొనసాగారు. ఏకధాటిగా 36 సంవత్సరాలపాటు సర్పంచిగా కొనసాగిన నారాయణగౌడ్ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఆ తరవాత 1995లో గ్రామ సర్పంచి స్థానం జనరల్ మహిళకు రిజర్వు అయింది. దీంతో గ్రామస్థుల కోరికమేరకు ఆయన భార్య కాంతమ్మను ఎన్నికల బరిలో ఉంచగా.. ఆమె గెలుపొందారు.



తోటి వయసుగల వారితో సంభాషిస్తున్న నారాయణగౌడ్

గ్రామంలో ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తింపుగా అదేసమయంలో రాచూర్ పలుమార్లు ఆదర్శ గ్రామపంచాయతీగా ఎంపికైంది. గ్రామస్థులకు విద్యను అందించడానికి 1961లోనే గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు పునాది వేశారు. అదే సమయంలో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రత్యేక చొరవ చూపి రెండు కాలనీలను ఏర్పాటు చేశారు. అప్పటి కల్వకుర్తి బ్లాక్ సమితి అధ్యక్షుడు ద్యాప గోపాల్‌రెడ్డి సహకారంతో నారాయణగౌడ్ ఆ గ్రామం 40 మంది పేదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చారు.

శతాధికమైనా యోగక్షేమాలకే ప్రాధాన్యం : దీర్ఘకాలంపాటు గ్రామ సర్పంచిగా కొనసాగిన నారాయణగౌడ్‌కు ప్రస్తుతం 102 సంవత్సరాలు. అయినా.. ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటూనే ఇప్పటికీ ఇతరుల యోగక్షేమాలు, గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పలు విషయాలను తెలుసుకుంటుండటం గమనార్హం. మొదటి నుంచి నారాయణగౌడ్‌కు మద్యపానం, ధూమపానం వంటి చెడుఅలవాట్లు లేవు. నిత్యం నిర్ణీత వేళలకే ఆహారం తీసుకుంటారు. ఉదయం లేవగానే కొంతసేపు నడుస్తారు. సాయంత్రం గ్రామ కూడలి వద్దకు వెళ్లి గ్రామస్థులతో మంచిచెడులను తెలుసుకొంటారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమపాళ్లలో భోజనం తీసుకుంటారు. ఇలా.. ఆయన అలవాట్లే 102 సంవత్సరాలు వచ్చినా ఆరోగ్యవంతమైన జీవనానికి బాటలువేస్తున్నాయి.

అందరితో కలిసి ఉండటం అంటే ఆనందం : వయస్సు మనసుకే కానీ.. శరీరానికి కాదు. చిన్నప్పటి నుంచి గ్రామానికి, ప్రజలకు ఏదో చేయాలన్న తనన నాకు ఉండేది. ఆ తపనతోనే గ్రామ సర్పంచిగా దీర్ఘకాలంపాటు కొనసాగా. సర్పంచిగా కొనసాగిన సమయంలో నేను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తీరిక దొరికినప్పుడు మననం చేసుకొంటూ ఓ సారి చూసి వస్తా. వాటిని చూస్తే ఎంతో సంతోషం వేస్తుంది. అదేవిధంగా ఒంటరిగా గడపడం కంటే.. అందరితో కలిసి ఉంటేనే ఆనందంగా ఉంటుంది. ***- నారాయణగౌడ్, మాజీ సర్పంచి, రాచూర్, వెల్దండ మండలం***

ఊరంతా బంధువులే !

- కలిసికట్టుగా గ్రామాభివృద్ధి
- వందశాతం అక్షరాస్యత
- 30 ఏళ్లుగా ఒకే ఇంటి నుంచి సర్పంచులు



ఈర్లదిన్నె గ్రామ ముఖచిత్రం



చెత్తరహితంగా రహదారులు

పట్టణమైన.. పల్లెటూరిలోనైనా భిన్నరకాల వ్యక్తులు వివిధ సామాజిక వర్గాల ప్రజలు జీవించడం సర్వసాధారణమే. కానీ ఆ ఊర్లో కలిసి జీవిస్తున్న వారంతా బంధువులే.. ఇది నమ్మశక్యం కాని నిజం. గ్రామంలో ఉంటున్న వారంతా ఏళ్లుగా కలసి మెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నారు. వారు పడిన కష్టాలను పిల్లలు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ బడికి సాయమందిస్తూ అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్నారు. వందశాతం అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దుకున్నారు. అందరూ బంధువులే కావడంతో 30 ఏళ్లుగా ఒకే ఇంటి నుంచి సర్పంచులుగా కొనసాగుతున్న ఈర్లదిన్నె గ్రామంపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.

- న్యూస్‌టుడే, నర్వ

నర్వ మండలంలోని ఈర్లదిన్నె గ్రామం సరిగ్గా పాతికేళ్ల కిందట ప్రస్తుతమున్న జూరాల ప్రాజెక్టు నిల్వ నీటి మధ్య భాగంలో ఉండేది. ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియలో భాగంగా ముంపునకు గురైంది. ఆపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఈర్లదిన్నెతో పాటు హేమగడ్డ, ఒద్దిగడ్డలో కొంత మంది ప్రజలను ఒకే పునరావాసం కింద కేటాయించారు. 1994లో నిర్వాసిత గ్రామంగా ప్రకటిస్తూ అయిదేళ్ల వ్యవధిలోపు నూతనంగా కేటాయించిన స్థలంలో ప్రస్తుత ఈర్లదిన్నెలో ఇంటి నిర్మాణాలతో పాటు పాఠశాలలు, మౌలిక వసతులగ కల్పనకు నిధులు మంజూరు కావడంతో వాటిని సద్వినియోగం చేసుకుని సమష్టిగా పనులు చేసుకున్నారు.

ఒకేమాట.. ఒకేబాట ..

ఈర్లదిన్నె గ్రామంలో మొత్తం 278 కుటుంబాల్లో జనాభా సుమారుగా 1800 పైగా ఉంది. వీటిలో దాదాపుగా 75శాతం కుటుంబాలు ఒకే సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం విశేషం. దీంతో 20 ఏళ్ల కాలంలో ఆడబిడ్డలను వారి బంధువుల్లోనే వివాహాలు జరిపించుకున్న పరిస్థితుల్లో ఊర్లో ఉన్న వారంతా దాదాపుగా బంధువులుగానే కలిసిపోయారు. ఆ ఊరు నాడు.. నేడు కృష్ణానదీ తీరప్రాంతాన ఉండటంతో సింహభాగం వ్యవసాయాన్నే నమ్ముకుని జీవిస్తున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లలు చదువుకోవాలని బలమైన ఆకాంక్షతో గ్రామంలోని సర్కారు బడికి ఆర్థికంగా సాయం అందిస్తూ అన్ని సౌకర్యాలను కల్పించారు. ఫలితంగా ప్రస్తుతం శతశాతం అక్షరాస్యత గ్రామంగా అభివృద్ధి చెందింది. నిర్వాసిత గ్రామ ప్రజా సంక్షేమానికి పాటుపడిన ఒకే ఇంటికి చెందిన వారు 1988 కాలం నాటి చుక్క లింగారెడ్డితో మొదలుకుని ప్రస్తుత సర్పంచి చుక్క లక్ష్మమ్మ వరకు ఒకే ఇంటి నుంచి సర్పంచులుగా ఎన్నుకుంటున్న ఆఊరు ఐకమత్యం ఆప్యాయత పలువురికి ఆదర్శంగా నిలిచింది.

సమష్టిగా చర్చించుకుంటాం



గ్రామంలో చేపట్టాల్సిన పలు కార్యక్రమాలను అందరం కలిసి సమష్టిగా చర్చించుకుంటాం. ప్రభుత్వ పరంగా ఏ కుటుంబానికి ఏ అవసరమో గుర్తించి అడగక ముందే వాటిని సమకూర్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులను దుర్వినియోగం చేయకుండా సంపూర్ణంగా అభివృద్ధి పనులు చేసుకుంటాం. వ్యవసాయ పరంగా రైతులకు అన్ని విధాలుగా సలహాలు ఇస్తూ ముందుకెళ్తున్నాం.

- వెంకట్‌రెడ్డి , ఈర్లదిన్నె

ఒకే కుటుంబంగా ఉంటున్నాం..



గ్రామంలోని ప్రజలంతా 30 ఏళ్లుగా ఐకమత్యంగా ఉంటున్నాం. ఏ విషయం అయినా అందరితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటాం. గత సర్పంచి ఎన్నికల్లో ప్రజలంతా కలిసి ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకుని సహకరించారు. భవిష్యత్తులోనూ ప్రజాభిష్టం మేరకు ఒకే కుటుంబంలా ఉంటూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తాం.

- చుక్క లక్ష్మమ్మ , సర్పంచి , ఈర్లదిన్నె



ఆటాపాట అతడి ఊపిరి

గ్రామాల్లో సామాజిక రుగ్మతలపై గళం విప్పుతున్న రాజారాంప్రకాశ్

- ఉన్నత చదువులు చదివినా సామాజిక ఉద్యమాలే ఇష్టం

పాట అతడికి ప్రాణం.. మధుర స్వరం అతడి సొంతం. పంచ, కాలికి గజ్జెకట్టి.. భుజంపై ఎర్రని తువ్వాలు వేసుకొని.. చేతిలో కర్రతో.. ప్రజా ఉద్యమానికి సారధిగా కనిపిస్తారు. డప్పు కొడుతూ.. పాట అందుకొంటే జనం అతడి చుట్టే ఉంటారు. తన ఆటపాటలతో ఎన్నో సామాజిక ఉద్యమాలకు ఊపిరి పోశారు. తెలంగాణ ఉద్యమంలో చైతన్య స్ఫూర్తిని రగిలించిన ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ ప్రతిభ ఇది.

- న్యూస్‌టుడే, పెంట్లవెల్లి



తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్‌తో ప్రదర్శన ఇస్తున్న రాజారాంప్రకాశ్

నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన రాజారాంప్రకాశ్ తండ్రి వడ్డెమాను బిచ్చన్న స్వతహాగా కళాకారుడు. గ్రామంలో భాగవతం, మహాభారతాలపై ప్రదర్శనలు ఇస్తూ గ్రామస్థుల నుంచి ప్రశంసలు అందుకొనే వారు. అదే స్ఫూర్తితో రాజారాంప్రకాశ్ కూడా చిన్నప్పటి నుంచే కళలపై ఆసక్తి పెంచుకొన్నారు. బాల్యం నుంచే నాటకాలు వేసేవారు. కొల్లాపూర్‌లో 8వ తరగతి చదివేటప్పుడు ప్రదర్శించిన నాటకాన్ని అప్పటి ఎమ్మెల్యే కొత్త వేంకటేశ్వర్‌రావు మెచ్చుకొని పురస్కారం అందించారు. అనంతరం ప్రజాయుద్ధ నౌక గద్దర్ పాటలకు ఆకర్షితుడై పాటలు పాడటంపై దృష్టి పెట్టారు.

1990లో పాలమూరులో వేసిన అల్లూరి సీతారామరాజు పాత్రకు మొదటి బహుమతి అందుకున్నారు. ప్రజాకవి గద్దర్, తెలుగు భాషా సాహిత్య వేదిక అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, పలువురు ప్రముఖుల నుంచి పురస్కారాలు, జ్ఞాపికలు అందుకున్నారు. ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని తన ఆటపాటలతో చైతన్యం కలిగించారు. వేమన పద్యాలు, సుమతీ శతకాలు కంఠతా వచ్చు. తెలంగాణ గురించి, ప్రజా సమస్యలపైన, అంబేడ్కర్, పూలే, సావిత్రిబాయి, నారాయణదాసు తదితరులపై మొత్తం 350కి పైగా పాటలు రాశారు. చదువు, మహిళలు, అంటరానితనం, నిరక్షరాస్యత తదితర సామాజిక అంశాలపై పాటలు పాడుతూ ప్రదర్శనలిచ్చారు. కొల్లాపూర్, వనపర్తి ప్రాంతాల్లో నిర్వహించే ప్రతి సామాజిక సభలో రాజారాంప్రకాష్ ప్రదర్శన తప్పక ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో పాటలు పాడుతూ.. ప్రదర్శనలిస్తూ వారి చరిత్రను వివరిస్తుంటారు. ప్రజలు, సామాజిక అంశాలపై పాటలు రాస్తూ.. పాడుతూ.. ప్రదర్శనలు ఇస్తుండటంతో స్థానికులు ఆయనను ప్రజా వాగ్గేకారుడిగా పిలుచుకొంటున్నారు.

కళలపై ఆసక్తితోనే..

రాజారాంప్రకాశ్ ఇంటర్ వరకు కొల్లాపూర్‌లో, డిగ్రీ మహబూబ్‌నగర్‌లో చదివారు. ఎమ్మెస్సీ (గణితం), ఎంఏ (తెలుగు), ఎంఏ (రాజనీతి శాస్త్రం), బీఈడీ పూర్తిచేశారు. సాధారణ దళిత కుటుంబంలో పుట్టిన ఆయన ఎంతో శ్రమపడి ఉన్నత చదివినా ప్రజా ఉద్యమాలు, కళలపై ఉన్న ఆసక్తితోనే ఉన్నత ఉద్యోగాల వైపు ప్రయత్నం చేయలేదు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ సామాజిక అంశాలు, ప్రజా ఉద్యమాలపైనే దృష్టి పెట్టారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం నర్సాయిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ వనపర్తి జిల్లా తెలంగాణ ఐకాస కన్వీనర్‌గా కొనసాగుతున్నారు.


అడవిపందులకు సైరన్

అన్నదాతకు ఉపయోగపడనున్న పరికరం




అన్నదాతల కష్టాలను ఆ యువకుడు దగ్గర్నుంచి చూశాడు. పంటలను కాపాడుకోడానికి ఆపసోపాలు పడుతుండడాన్ని చూడలేకపోయాడు. తనకున్న పరిజ్ఞానంతో అన్నదాతలకు మేలు చేయాలనుకున్నాడు. పంటను రక్షించుకునేందుకు పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు కంచెకు తగిలి ఎంతో మంది రైతులు చనిపోవడాన్ని జీర్ణించుకోలేకపోయాడు. అడవి పందుల బెడద నుంచి పంటలను రక్షించడానికి ఓ పరికరం తయారు చేశాడు. వనపర్తి మండలం పెద్దగూడేనికి చెందిన ప్రేమ్‌కుమార్ సైరన్ యంత్రాన్ని రూపొందించాడు. ఎంటెక్ చదువుతున్న ఈ యువకుడు యువతకు ఆదర్శంగా నిలిచాడు.

- న్యూస్‌టుడే, వనపర్తి గ్రామీణం




అడవిపందుల కోసం సైరన్ పరికరం



ప్రేమ్‌కుమార్

చరవాణిలో సెట్ చేసిన ధ్వనులు



పరికరం తయారీ ఇలా..

సైరన్‌ను తయారు చేసేందుకు మైక్రో కంట్రోల్ పరికరం, స్పీకర్, 12 వోల్టుల బ్యాటరీ, రిలేబోర్డు, అనుసంధాన తీగలు, చరవాణి, జీఎస్ఎం మాడ్యూల్‌లను ఉపయోగించి రూపొందించాడు. 12 వోల్టుల బ్యాటరీకి మైక్రో కంట్రోల్ ద్వారా స్పీకర్‌కు అనుసంధానం చేశాడు. మైక్రో కంట్రోల్ రిలే బోర్డును ఉపయోగించడంతో స్పీకర్ ఎప్పుడు ఆన్‌లోనే ఉంటుంది. చరవాణి.. లేదంటే జీఎస్ఎం మాడ్యూల్‌ను మైక్రో కంట్రోల్‌కు అనుసంధానం చేశాడు. అరుపులను 10 నిమిషాలకోసారి చరవాణిలో వచ్చేలా ఏర్పాటు చేశాడు. ఈ శబ్దాలకు అడవి పందులు పంట పొలాల్లోకి రావు. ఈ ప్రయోగంతో అడవి పందుల బారి నుంచి పంటను రక్షించుకోవచ్చని చెబుతున్నాడు ప్రేమ్‌కుమార్. ఈ పరికరానికి రూ.1500 నుంచి 2 వేల వరకు ఖర్చవుతుందని చెబుతున్నాడు.

చెరువుల సింగారం.. తిర్మలాపూర్ బంగారం



ఆశిరెడ్డికుంట చెరువు



ఊర చెరువుకింద సాగుచేసిన వరిపంట

- ఒకే గ్రామంలో 51 చెరువులు
- 600 ఎకరాల్లో పంటల సాగు

న్యూస్‌టుడే, నారాయణపేట గ్రామీణం

ఎక్కడైన ఓ గ్రామానికి ఒకటి.. రెండూ చెరువుల ఉంటాయి.. ఇంకా చెప్పాలంటే మూడు.. మహా అయితే నాలుగైదు చెరువులు ఉండటం చూశాం.. కాని చుట్టూ కొండలు.. కొండ కొండకో చెరువుతో ఏకంగా 51 నోటిఫైడ్ చెరువులు ఉన్నాయి ..ఏంటి నమ్మలేకపోతున్నారా.. నిజమండీ బాబు.. అదే నారాయణపేట మండలం తిర్మలాపూర్ ప్రత్యేకత...

నారాయణపేట మండలానికి 20 కిలో మీటర్ల దూరంలో తిర్మలాపూర్ గ్రామం ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 3 వేలకు పైగా జనాభా ఉంది. గ్రామం చుట్టూ ఎత్తైన కొండలు ఉండటంతో నిజాం కాలంలోనే సాగుకు అనుకూలంగా కొండల మధ్యన నీరునిలిచేలా ఎక్కడికక్కడ ఆనకట్టలు నిర్మించారు. ఆ గ్రామ సీమేరులో కురిసిన నీటి చుక్క ఇతర గ్రామాలకు వెళ్లకుండా 51 చెరువులు నిండిన తర్వాతనే మరో గ్రామమైన కోటకొండ గ్రామ పెద్ద చెరువుకు వెళ్లేలా అప్పట్లోనే రూపకల్పన చేయడం గమనార్హం. చిన్న చెరువుతో మొదలు ఒక్కో చెరువు నాలుగు ఎకరాలతో మొదలుకొని 50 ఎకరాల వరకు సాగునీటిని అందిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా కొన్ని చెరువులు మరమ్మతులు చేపట్టారు.

- తిర్మలాపూర్ గ్రామ పరిధిలోని 50 ఎకరాలలోపు సాగునీటిని అందించే చెరువులు ఇలా.. బొంగువానికుంట, ఎర్రకుంట, చెన్న చెరువు, మంగువానికుంట, మాదవరావుకుంట, ముస్లవాని చెరువు, నాగిరెడ్డికుంట, గౌడ్సానిచెరువు, గోవిందురోని చెరువు, అయ్యచెరువు, వాగు చెరువు, నల్లకుంట, ఊరచెరువు, కమ్మరివాని కుంట, మునిగేపోని కుంట,కోరెమోని చెరువు, కొత్త చెరువుతో పాటు మరికొన్ని చెరువులు ఉన్నాయి.


20 ఎకరాలలోపు సాగునీటిని అందించేవి..: మల్లోనికుంట, గిన్నెదేవరికుంట, కొత్తకుంట, బొంగురువానికుంట, తిమ్మారెడ్డికుంట, సూతరి నర్సింహులుకుంట, గాదమోనికుంట, బంచెలకుంట, జానమ్మ చెరువు, కోరెమోని చంద్రప్ప చెరువు, రామునాయక్‌కుంట, వేమ్లనాయక్‌కుంట, చుక్క కన్కప్పకుంట, నడిమిగేరి బాలప్పకుంట, బద్రెలకుంట, అదొడ్కంకుంట, శంకర్‌నాయక్ కుంట, సోంగారి కుంట, కొత్తపల్లి కన్కప్పకుంట,పెద్ద మూలకుంట, దోమవాళ్ల కుంట, నడిమిగేరి బాలప్పకుంటతోపాటు నాలుగు ఎకరాలలోపు సాగునీటిని అందించే మరో 11 చిన్న చెరువులు ఉన్నాయి. మొత్తం చెరువుల కింద దాదాపు 600 ఎకరాల వరకు సాగునీటిని అందిస్తున్నాయి.



రెండు పంటలకు సమృద్ధిగా ..: చెరువులు, కుంటలను ఎప్పుడు కట్టారో తెలియదు. బొంగువానికుంట కింద అర ఎకరా పొలం ఉంది. అందులో 40 ఏళ్లుగా వరి పంట పండిస్తున్నా. వర్షాలు సమృద్ధిగా కురిస్తే చెరువు కింద రెండు పంటలకు పుష్కలంగా నీరందుతుంది. ఇటీవలే కురిసిన వర్షాలకు చెరువు నిండటంతో ఓ పంట కింద 12 బస్తాల ధాన్యం తీశాం. మరో పంట కోసం వరిసాగు చేశాం.

- కొత్తపల్లి బస్సన్న, రైతు, తిర్మలాపూర్

బింబా & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే
– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా



జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం... వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ... అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే? మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి... ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.




2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

పనితీరుతోనే ప్రోత్సాహకాలు

- పథకాల అమలుపై పరిశీలన
- పురలో పారదర్శకతకు పెద్దపీట


నారాయణపేట పట్టణ ముఖ చిత్రం

న్యూస్‌టుడే, నారాయణపేట

పురపాలికల పనితీరును బట్టి 14వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. జిల్లాలో నాలుగు ప్రధాన పురపాలికలతో పాటు 5 నగర పంచాయతీల్లో ఇకపై మంచి మార్కులు సాధిస్తేనే నిధులు మంజూరు కానున్నాయి. సాధారణంగా పాఠశాలల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తే బహుమతులు ఇస్తామని ప్రకటిస్తుంటారు. అచ్చం అలాగే పురపాలికల్లోనూ పారదర్శకత, ఆర్థిక వనరుల సద్వినియోగం, ఆస్తి పన్ను వసూళ్లు, నగదురహిత లావాదేవీల నిర్వహణ వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిస్తే ప్రోత్సాహకాలను అందిస్తోంది.

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నాలుగు ప్రధాన పురపాలికలైన మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేటతో పాటు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట నగర పంచాయతీలకు 2016-17 సంవత్సరానికి 14వ ఆర్థిక సంఘం ఈ ప్రోత్సాహక నిధులను గత నవంబరు నెలాఖరులో మంజూరు చేసింది. కొల్లాపూరు, అయిజ నగర పంచాయతీలకు ఈ నిధులు మంజూరు కాలేదు. గతంలో ఆయా పురపాలికలు సమర్పించిన వార్షిక ప్రణాళిక ఆధారంగా 2016-17 ఆర్థిక సంవత్సరానికి ఈ ప్రోత్సాహక నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఆ నిధులకు సంబంధించిన కొన్ని పురపాలికల్లో ప్రతిపాదనలు పూర్తికాగా, మరి కొన్నిచోట్ల టెండర్లకు సిద్ధంగా ఉన్నాయి. 14వ ఆర్థిక సంఘం ప్రధానంగా ఆయా స్థానిక సంస్థలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ, సొంత కాళ్లపై (ఆర్థిక వనరులను పెంచుకొని) నిలబడేలా నూతన సంస్కరణలను అనుసరించాలని సూచిస్తోంది.

ఇక ఆన్‌లైన్ విధానం కచ్చితం.. : ఆర్థిక వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు పాలనలో మెరుగైన పారదర్శకతకు దోహదం చేసే విధానాలను అవలంబించాలని సూచిస్తోంది. అందుకు అనుగుణంగా చేపట్టే కార్యక్రమాలను గుర్తించి ఈ ప్రోత్సాహక నిధులను కేటాయిస్తోంది.

దీంతో ఆయా పురపాలికల్లో రాష్ట్ర పురపాలికశాఖ మార్గదర్శనంలో నూతన సంస్కరణలను అమలు చేసే ప్రయత్నం కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా పురపాలికల్లో కొళాయి ఛార్జీలు, ఆస్తిపన్ను, భవన నిర్మాణ అనుమతులు, మోటేషన్, వాణిజ్య, వ్యాపార అనుమతులు పొందడానికి ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్నే కచ్చితం చేస్తున్నాయి. ఈ విధానం వల్ల కార్యాలయాల్లోని ఏ విభాగంలో

పురపాలికల వారీగా మంజూరైన 14వ ఆర్థిక సంఘం నిధుల వివరాలు

పురపాలిక పేరు	మంజూరైన నిధులు (రూ.లక్షల్లో).
మహబూబ్‌నగర్	2.30 కోట్లు
గద్వాల	66.13 లక్షలు
వనపర్తి	64.65
నారాయణపేట	44.17
నాగర్‌కర్నూల్	25.77
కల్వకుర్తి	39.74
అచ్చంపేట	32.59

అవినీతి, అక్రమాలకు తావు ఉండదనే ఉద్దేశంతో అంతటా ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్నే అమలు చేసేలా కమిషనర్లు సిబ్బందిని ఆదేశిస్తున్నారు.

మార్గదర్శకాల పరిధిలోని పనులకే ప్రాధాన్యం..: 14వ ఆర్థిక సంఘం మంజూరు చేసే ప్రోత్సాహక నిధులకు సంబంధించి ఖర్చు చేయాల్సిన విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తోంది. దాని ప్రకారం కేవలం నిర్దేశించిన పనులకు మాత్రమే నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. మార్గదర్శకాలను అనుసరించి, ఆయా పురపాలికల్లో పనుల ప్రతిపాదనలను పంపిస్తేనే ఉన్నత స్థాయిలో సాంకేతిక అనుమతులు మంజూరు చేయనున్నారు. ఆయా పురపాలికాలలో స్థానికంగా సంబంధించిన పనులను మాత్రమే ఎంపిక చేయాల్సి ఉంటుంది. పురపాలికాల అవసరాలను బట్టి ఇతర అభివృద్ధి పనులకు నిధులను ఖర్చు చేస్తామనడానికి వీలు లేదు. ప్రస్తుతం 2016-17 ఆర్థిక సంవత్సరానికి ప్రోత్సాహక నిధులను మార్కెట్ల అభివృద్ధికి, కూరగాయలు, మాంసం మార్కెట్ల అభివృద్ధి కోసం వినియోగించాలనే స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి.

ఇతర పనులకు వినియోగించడానికి ...: ఆర్థిక సంఘం పేర్కొన్న మార్గదర్శకాలను అనుసరించే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ప్రోత్సాహక నిధులను ఇతర పనులకు వినియోగించడానికి వీలు లేదు. ఈ నిధులు మంజూరైన ఆయా స్థానిక సంస్థలు మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను చేయాల్సి ఉంటుంది.

– మహేష్, ఇంజినీర్, నారాయణపేట పురపాలిక సంఘం కార్యాలయం

వ్యక్తి దారుణ హత్య

- మృతుడు, నిందితుడు ప్రకాశం జిల్లావాసులే
- భార్య కోసం వచ్చాడని హతమార్చిన భర్త


హత్యకు గురైన గంగిరెడ్డి

హన్వాడ, న్యూస్‌టుడే : ప్రకాశం జిల్లా రామయ్యపాలెంకు చెందిన గంగిరెడ్డి (32) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం షేక్‌పల్లిలో దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్యతో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో వివాహిత భర్త సాదిక్ హత్యకు పూనుకున్నాడని హన్వాడ పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన సాదిక్ నీటి ట్యాంకులు కట్టే మేస్త్రీ. ఇతను తన భార్యతో కలిసి గ్రామాలు తిరిగి ట్యాంకులను కట్టేవాడు. ఆయన భార్యతో అదే జిల్లా రామయ్యపాలెంకు చెందిన గంగిరెడ్డి సన్నిహితంగా ఉండేవాడు. దీంతో సాదిక్ ఊరికి దూరంగా ఉందామని నాలుగు నెలల క్రితం భార్యతో సహా హన్వాడ మండలం షేక్‌పల్లికి వచ్చాడు. మిషన్ భగీరథ ట్యాంకు పనుల్లో పాలుపంచుకున్న వారు డిసెంబరు 31న సొంత గ్రామానికి వెళ్లారు. ఈ నెల 4న వారు మళ్లీ షేక్‌పల్లికి తిరుగు ప్రయాణమైన సమయంలో వారిని గమనించిన గంగిరెడ్డి కూడా అదే రైల్లో పాలమూరుకు బయలుదేరాడు. గమనించిన వారు మార్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడే ఉండమని బెదిరించారు. సాదిక్ భార్య కూడా వెంట రావొద్దని బతిమిలాడింది. అప్పటికి సరేనన్న గంగిరెడ్డి మళ్లీ రైల్లో మహబూబ్‌నగర్‌కు వచ్చాడు. అక్కడి నుంచి శుక్రవారం రాత్రి షేక్‌పల్లికి చేరుకున్న అతను సాదిక్ ఇంటికి వెళ్లి తలుపు తట్టాడు. సాదిక్ బయటికి రాగా పారిపోయాడు. గంగిరెడ్డియే అని అనుమానించిన సాదిక్ ఇంటి బయట పొదల్లో కాపుకాశాడు. అనుకున్నట్లే మళ్లీ రావడంతో పట్టుకున్న సాదిక్ కత్తితో గంగిరెడ్డి గొంతును కోయగా అక్కడిక్కడే ప్రాణాలు వదిలాడు. మహబూబ్‌నగర్ గ్రామీణ సీఐ, హన్వాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. మృతదేహాన్ని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు. పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నామని సాదిక్‌పై 304 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని హన్వాడ ఏఎస్సై వెంకటస్వామి తెలిపారు.

భారీగా రాయితీ గొర్రెలు పట్టివేత

- విలువ రూ. పది లక్షలుగా నిర్ధరణ
- ఏడుగురిపై కేసు నమోదు


పట్టుబడ్డ ప్రభుత్వ రాయితీ గొర్రెలు

ఉండవల్లి, న్యూస్‌టుడే : రాయితీ గొర్రెలను ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు తరలిస్తూ పట్టుబడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఏఎస్సై రాంచందర్‌జీ కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా గణపురం మండలం వెంకటాంపల్లిలో గొర్రెలను కొనుగోలు చేసి రెండు డీసీఎం వాహనాల్లో సిద్ధపర్వతాలు, సిద్ధ విష్ణు అనంతపురం జిల్లా గుత్తికి తరలిస్తున్నారు. నల్గొండ జిల్లా మల్లెపల్లిలో స్థానిక లబ్ధిదారుల నుంచి గొర్రెలను కొనుగోలు చేసి రెండు బొలేరో వాహనాల్లో కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం లక్ష్మీపల్లికి తరలిస్తున్నారు. నాలుగు వాహనాల్లో కలిపి మొత్తం 357 గొర్రెలను ఇటిక్యాల మండలం నుంచి అడ్డదారిలో శాంతినగర్ మీదుగా కలుగొట్ల వైపు కర్నూలుకు తరలించేందుకు ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన పోలీసులు పుల్లూరు శివారులో అక్రమంగా తరలుతున్న గొర్రెలను, వాహనాలను శనివారం తెల్లవారుజామున పట్టుకొని ఠాణాకు తరలించారు. మండల పశువైద్యాధికారిణి డా. శిరీషకు సమాచారం అందించడంతో సిబ్బందితో కలిసి ఠాణాకు చేరుకొని పంచనామా నిర్వహించారు. 357 గొర్రెలలో 200 రాయితీ గొర్రెలు ఉన్నాయని గుర్తించి వాటికి ట్యాగ్‌లు వేశారు. విలువ సుమారు రూ. 10లక్షలు ఉంటుందని నిర్ధరించారన్నారు. రాయితీ గొర్రెలను పశువైద్యాధికారులకు అప్పగించి వాహనాల డ్రైవర్లు మిట్ల రామాంజనేయులు, వంశీ, నరసింహులు, దాసరి సైదులతో పాటు సిద్ధ పర్వతాలు, సిద్ధ విష్ణు, బంగ్రోతి రామాంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పశువైద్య సిబ్బంది డా. మాధవీలత, మాసుమన్న, ఉస్మాన్ పాషా, ప్రకాష్, నరసింహులు, సవారయ్య, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో దురుసుగా ప్రవర్తించిన నలుగురి రిమాండ్

దామరగిద్ద, న్యూస్‌టుడే : అధికారులతో దురుసుగా ప్రవర్తించిన రైతు రఘువీరారెడ్డి, శివవీరారెడ్డి, ధర్మవీర్, హన్మంతును శనివారం సాయంత్రం అరెస్టు చేసి కొడంగల్ కోర్టుకు రిమాండ్‌కు పంపించారు. నారాయణపేట సీఐ రామకృష్ణ, దామరగిద్ద ఎస్ఐ నరేశ్ కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 30న రైతు రఘువీరారెడ్డి ట్రాక్టర్ కేజీవీల్స్‌తో బీటీ రోడ్డుపై పొలానికి వెళ్లాడు. అదే సమయంలో జిల్లా కలెక్టర్, ఉప కలెక్టర్ మద్దూర్ నుంచి వత్తుగుండ్ల మీదుగా పేటకు వెళ్తూ రైతు కేజీవీల్స్‌ను రోడ్డుపై తీసుకెళ్లడం చూసి అంగరక్షకులను రైతును పిలవాలని ఆదేశించారు. దీంతో అంగరక్షకులు కలెక్టర్ రమ్మంటున్నారని రైతు రఘువీరారెడ్డిని పిలిచారు. దీనికి రైతు నిరాకరించారు. ఈక్రమంలో కలెక్టర్ అంగరక్షకులు, అధికారులతో వారు దురుసుగా ప్రవర్తించి వాహనాలను అడ్డుకున్నారు. ఈ సంఘటన జరిగిన రోజు రాత్రి కలెక్టర్ అంగరక్షకులు రఘువీరారెడ్డి , సోదరుడు శివవీరారెడ్డి, ధర్మవీర్, హన్మంతు తమతో దురుసుగా ప్రవర్తించారని దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వీరిపై మూడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అంగరక్షకులతో దురుసుగా ప్రవర్తించడం, కేజీవీల్స్‌ను రోడ్డుపైకి తీసుకెళ్లడం, అధికారులు, ఎస్సైతో దురుసుగా ప్రవర్తించడంతో కేసులు నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా శనివారం రఘువీరారెడ్డి , సోదరుడు శివవీరారెడ్డి, ధర్మవీర్, హన్మంతును నారాయణపేట సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కొడంగల్ కోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

రేషన్ బియ్యం రీసైక్లింగ్‌తో మిల్లు యజమానులపై క్రిమినల్ కేసు

ఉప్పునుంతల, వంగూరు ఠాణాల్లో ఫిర్యాదు చేసిన డీఎస్‌వో మోహన్‌బాబు

వెల్టూరు (ఉప్పునుంతల), న్యూస్‌టుడే : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం రీస్లైకింగ్ చేస్తున్నారంటూ ఉప్పునుంతల మండలం వెల్టూర్‌లోని శ్రీనివాస రైస్‌మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. రీస్లైకింగ్ వ్యవహారంలో మిల్లు యజమాని ఆడం శ్రీరాములుపై సెక్షన్ 7 ప్రకారం క్రిమినల్ కేసు పెడుతున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్‌బాబు తెలిపారు. శనివారం సాయంత్రం ఉప్పునుంతలకు వచ్చిన డీఎస్‌వో స్థానిక ఠాణాలో శ్రీరాములుపై ఫిర్యాదు చేశారు. అనంతరం అక్కడే విలేఖరులతో మాట్లాడారు. రేషన్ బియ్యం రీస్లైకింగ్ చేసిన శ్రీరాములుపై జేసీ సురేందర్ కరణ్ ఆదేశం మేరకు కేసు పెట్టామని చెప్పారు. కార్డుదారులు, ఇతరుల నుంచి చౌకగా రేషన్‌బియ్యాన్ని సేకరిస్తూ.. మిల్లింగ్ బియ్యంలో కలిపి పౌరసరఫరాల శాఖకు సరఫరా చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ సాంకేతిక అధికారులు గుర్తించారని చెప్పారు. జడ్చర్ల వద్ద ఉన్న బఫర్ మిల్లులో శ్రీనివాస మిల్లు నుంచి వచ్చిన రీస్లైకింగ్ బియ్యాన్ని పరిశీలించిన అధికారులు అది పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారన్నారు. ప్రస్తుతానికి మిల్లు యజమాని శ్రీరాములు అందుబాటులో లేరని చెప్పారు. డీఎస్‌వో వెంట డీఎం బాల్‌రాజు, అచ్చంపేట ఎన్‌ఫోర్స్‌మెంటు డీటీ రవి ఉన్నారు.

శ్రీసాయి వేంకటేశ్వర రైస్‌మిల్లు యజమానిపై..

తిర్మలగిరి(వంగూరు) : మండల పరిధిలోని తిర్మలగిరి సమీపంలో ఉన్న శ్రీసాయి వేంకటేశ్వర రైస్‌మిల్లు యజమానులు మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన సన్నబియ్యంలో చౌకధరల బియ్యం రీసైక్లింగ్ చేసి సరఫరా చేస్తున్న వైనంపై డీఎస్‌వో మోహన్‌బాబు శనివారం రాత్రి ఠాణాలో ఫిర్యాదు చేశారు. మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మిల్లుకు అనుమతులు రద్దు చేయనున్నట్లు చెప్పారు.

విద్యుదాఘాతానికి విత్తనపత్తి దగ్ధం

రూ.లక్షకు పైగా రైతుకు నష్టం

ఎల్కూరు(మల్దకల్), న్యూస్‌టుడే : విత్తన పత్తిని మిద్దెపై ఆరబెట్టగా విద్యుత్తు తీగల నుంచి నిప్పురవ్వలు పడి పత్తి దగ్ధమైన సంఘటన మల్దకల్ మండలం ఎల్కూరులో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్థులు అందించిన వివరాల ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బెల్లంతిమ్మప్ప పత్తిపంటచేతికి రావడంతో పత్తిని మిద్దెపై ఆరబెట్టాడు. దీంతో విద్యుత్తు తీగల నుంచి నిప్పురవ్వలు పడడంతో పత్తి అంటుకుని మూడు క్వింటాళ్ల పైగా అంటుకుని బుగ్గిగామారింది. రైతు వచ్చి మంటలను అదుపు చేయడంతో మిగతాది కాపాడుకున్నారు. అప్పులు తెచ్చి సాగుచేయగా, ఇలా బుగ్గిగా మారిందని రైతు కన్నీరుమున్నీరయ్యారు.


ఎల్కూరులో రైతు బెల్లం తిమ్మప్ప విత్తనపత్తి దగ్ధం



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ ఢిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జ్ మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివరావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్పిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్ హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్ స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వర్ణాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల పర్యావరణ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.


All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.
2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?
3) చివరిదాకా పోరాడతాను.
4) దాన్ని నేను చివర అంటిస్తాను.
5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.
6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.
7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు
9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు
10) పరీక్ష చేయించుకో
11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం
12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.
2) A woman's education lights up the world.
3) Agriculture without the use of fertilizers / Organic agriculture.
4) There is only one god, that is Manjunath.
5) Rain of tears in the agricultural field.
6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.
7) No correct translation for it.
8) Political shadows
9) To dad with love
10) He made me sweat with fear
11) I had them write the agreement.
12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else
iii) In some way or the other
iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

ముత్యాలముగ్గుల పోటీలో జనవరి 5 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.



అమ్మవారికి బంగారు హారం

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని అంబా భవానీ ఆలయంలో వెలసిన భవానీ మాతకు శనివారం భక్తులు బంగారు హారాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన పొగాకు శైలజమ్మ, మహేష్‌బాబు, అనిల్‌కుమార్, ప్రసాద్ రూ. 1 లక్ష 65వేల విలువ చేసే 55 గ్రామాల లక్ష్మిదేవి హారాన్ని ఆలయ అర్చకులు ఆనంద్‌స్వామి, సదాశివుడుకు అందించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు నాగన్న స్వామి, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోట: అంబా భవానీకి బంగారు హారాన్ని అందజేస్తున్న భక్తులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్

12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా

01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్

02:00 పటాస్ పంచెస్ రిపీట్

03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్

05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్

08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్

09:30 నా షో నా ఇష్టం రిపీట్

10:30 సినిమా చూపిస్త మావ రిపీట్

11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)

★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)

★ సైజ్ జీరో (ఉ. 7:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)

★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)

★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)

★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పెదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్టీ క్యూసైన్) - పార్టీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ ఛీఫ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, **శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

ఉదయం: 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10-30 సినిమా: మురారి.

ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్ట్, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్పూక్స్: ది గ్రేటర్ గుడ్.

ఉదయం: 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సిక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

-న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి-4444, జెఆర్‌సి-321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్ఓ-632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి



కాల్ జాబితా : జిల్లాకు చెందిన నాగరాజు చౌటుప్పల్‌లో అనుమానాస్పద స్థితిలో మృతిచెందగా హైదరాబాద్ పోలీసులు మూడు రోజుల్లోనే ఛేదించారు. భార్య జ్యోతి తన చరవాణి ద్వారా చేసిన కాల్స్ ద్వారా ఆమే నిందితురాలని గుర్తించారు.

ఆధార్ : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సుధాకర్ రెడ్డి హత్య కేసులో నిందితుడు రాజేశ్‌ను అతని ఆధార్ వేలిముద్ర ఆధారంగా పట్టుకున్నారు. రాజేశ్ ముఖం కాల్చుకున్నా బంధువులకు అనుమానం రావడంతో ఆధార్ వేలి ముద్ర ఆధారంగా అతను సుధాకర్‌రెడ్డి కాదని పోలీసులు తేల్చారు. సుధాకర్‌రెడ్డి భార్య స్వాతియే ఈ ఘాతుకానికి పాల్పడిందని విచారణలో గుర్తించారు.

సెల్‌ఫోన్ ఛార్జర్ : ఆర్టీసీ బస్సులో దొరికిన తుపాకీ.. తూటాల కేసును పోలీసులు కేవలం సెల్‌ఫోన్ ఛార్జర్.. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా ఛేదించారు. తుపాకీ ఉన్న సంచిలో నిందితుడికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేవు.. కేవలం సెల్‌ఫోన్ ఛార్జర్‌పై విక్రయించిన దుకాణం స్టిక్కర్ ఉంది. దీంతోపాటు హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వచ్చే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలన చేశారు. అందులో ఈ సంచిని తీసుకొని వచ్చింది ఊట్కూర్ మండలం అవుసులోనిపల్లి గ్రామానికి చెందిన హన్మంతుగా గుర్తించారు. ఆ వీడియోను ఛార్జర్ విక్రయించిన దుకాణ యజమానికి చూపించి నిందితుడిని గుర్తించారు. తన పిన్ని మణెమ్మను చంపేందుకు హన్మతు తుపాకీ కొనుగోలు చేసినట్లు గుర్తించారు.



సీసీ కెమెరాలు : రెండు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను గద్వాల పోలీసులు పట్టుకున్నారు. కాలనీలో సీసీ కెమెరాల్లో దృశ్యాలను ఆధారంగా నిందితులను గుర్తించి పట్టుకున్నారు. గద్వాల మండలం దౌదర్‌పల్లి గ్రామానికి చెందిన తెలుగు తిమ్మప్ప, అతని కుమారుడు జయంత్, మల్దకల్ మండలం పావనంపల్లి గ్రామానికి చెందిన బంధువు తెలుగు శ్రీనివాస్‌తో కలిసి చోరీలు చేస్తున్నారని విచారణలో తెలుసుకున్నారు..



- ఏడాది కాలంలో మహబూబ్‌నగర్ జిల్లాలో నమోదైన ముఖ్యమైన కేసులు : 2458
- ఛార్జిషీట్ దాఖలు చేసినవి : 981
- శిక్షలు పడిన కేసులు : 379
- విచారణలో ఉన్నవి : 1,420
- జీవిత ఖైదు పడిన కేసులు : 20

- సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల పట్టివేత
- చిన్నపాటి ఆధారం దొరికినా పక్కాగా విచారణ



దొంగతనం కేసులో వేలిముద్రల కోసం పరిశీలిస్తున్న క్లూస్‌టీమ్

మూడో కన్ను..

దర్యాప్తులో వెన్నుదన్ను

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

నేరం చేసి సులువుగా తప్పించుకోవడం ఇప్పుడు అంత సులభం కాదు.. ఎంతో తెలివిగా, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి.. ఎవరికీ అనుమానం రాకుండా నేరాలకు పాల్పడుతున్నామనుకుంటున్న నేరస్థులు.. పోలీసుల వద్దా సాంకేతిక పరిజ్ఞానం ఉందన్న విషయం మరుస్తున్నారు.. ఇటీవల జిల్లాలో, జిల్లాకు సంబంధించి వేరే ప్రాంతాల్లో జరిగిన నేరాల్లో ఈ విషయం తేటతెల్లమైంది.. ఆధారాలు పక్కాగా సేకరిస్తున్న పోలీసులు న్యాయస్థానం ముందూ ఆ ఆధారాలను ఉంచుతూ కేసును పటిష్ఠం చేస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం విస్తృతమవుతున్న నేపథ్యంలో ఆధారాల సేకరణ పోలీసు శాఖకు సులువవుతోంది. కేసుల పరిశోధన మొదట సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ప్రారంభిస్తున్నారు. చాలాకేసుల్లో సీసీ కెమెరాలు నేరస్థులను గుర్తించేందుకు ఉపయోగపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పట్టణాల్లో ఇప్పటికే వీటిని ఏర్పాటు చేశారు. ఇక మండల కేంద్రాలు, ఎక్కువ జనాభా కలిగిన కాలనీలకు విస్తరించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఆధార్ అన్నింటికి తప్పనిసరి కావడం కలిసివస్తోంది. చోరీలు జరిగిన ప్రాంతంలో వేలిముద్రలను పట్టుకోవడం సులువవుతోంది. అందరి చేతుల్లో ఇమిడిపోయిన చరవాణి నేడు పోలీసులకు కేసు దర్యాప్తు చాలా ఉపయోగపడతోంది. ఇది వరకు ఉన్న నంబర్ తీసి కొత్త సిమ్ వేసినా ఏ నంబర్ వేసారో తెలుసుకునే వీలుండడంతో నేరస్థులకు సులువుగా దొరుకుతున్నారు.



మహబూబ్‌నగర్ : సీసీ కెమెరాలను ఎస్పీ కార్యాలయంలో తెరలకు అనుసంధానం చేసిన దృశ్యం

పాత పద్ధతులకు పక్కన పెట్టి : గతంలో ఏదైనా నేరం జరిగితే పోలీసులు అనుమానితులందరిని ఠాణాకు రప్పించడం వారిని విచారణ పేరిట రోజులు రోజులు తిప్పడం రివాజుగా ఉండేది. ఈ క్రమంలో తమను వేధిస్తున్నారని నిందితులు ఆందోళనలు చేసేవారు. కాని ఈ పద్ధతులు పక్కనపెట్టి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్న పోలీసులు పక్కా ఆధారాలు సేకరిస్తున్నారు. నిందితులను గుర్తించి వారు తప్పించుకునే వీలు లేకుండా చేస్తున్నారు. గతేడాది కోర్టు జిల్లాలోని 20 కేసుల్లో యావజ్జీవ కఠిన కారాగార శిక్షలు విధించడం ఆధారాలు పక్కాగా దొరకడం వల్లనే సాధ్యమైంది.



తప్పించుకునే అవకాశం లేదు : పోలీసు శాఖ నేరస్థులను పట్టుకోవడంలో పక్కా పద్ధతిలో వెళ్తుంటుంది. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం కూడా తోడైంది. దీంతో ఆధారాలు మరింత పక్కాగా ఉంటున్నాయి. అందుకే నేరం జరిగిన కొద్దిరోజుల్లోనే నిందితులను గుర్తించగలుగుతున్నాం. నేరం జరిగినాక విచారణ వేగవంతం చేయడమే కాదు.. నేరాల తగ్గింపునకు తగు చర్యలు తీసుకుంటాం.

- డా.బి.అనురాధ, ఎస్పీ, మహబూబ్‌నగర్

బకాయిల వసూళ్లలో వెనుకబాటు

వీసీలో సెర్ప్ సీఈవో పౌసోమిబసు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాల వసూళ్లలో మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబాటులో ఉందని సెర్ప్ సీఈవో పౌసోమిబసు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె హైదరాబాద్ నుంచి సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ విద్యాసాగర్‌రెడ్డితో కలిసి జిల్లా బ్యాంకు లింకేజీ డీపీఎం రామునాయక్, తదితరులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకులు తీసుకున్న మొత్తం 12 బ్యాంకుల ద్వారా 1290 మహిళా సంఘాలు తీసుకున్న అప్పులో రూ.18.84 కోట్లు మొండి బకాయిలు ఉన్నాయన్నారు. వీటిని ఈ నెల 31 నాటికి రికవరీ చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. రాష్ట్రంలోనే బకాయిల వసూళ్లలో పాలమూరు జిల్లా పూర్తిగా వెనకబడి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకు లింకేజీ 2017-18కి గాను రూ.300 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.104 కోట్లు మాత్రమే చేశారని ఇది 35 శాతం మాత్రమే అన్నారు. వందశాతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్‌బీఐకి జిల్లాలో 330 మహిళా సంఘాలు రూ.2.50 కోట్లు బకాయి ఉన్నాయని, ఆ బ్యాంకు చేపట్టిన నూతన పథకం 'రిన్ సమాధాన్' సంఘాలకు వరంలాంటిదని పేర్కొన్నారు. ఈ పథకం వన్‌టైం సెటిల్‌మెంట్‌లా ఉపయోగపడడంతో బకాయి ఉన్న రూ.2.50 కోట్లకు గాను రూ.1.25 కోట్లు మాఫీ అవుతుందన్నారు. ఇందుకుగాను ఈ నెల 31 నాటికి బకాయి ఉన్నదాంట్లో మహిళా సంఘాలు 10 శాతం చెల్లించి ఉంటేనే అర్హత లభిస్తుందన్నారు. మిగిలిన 40 శాతం 2 నెలల్లో చెల్లించాల్సి ఉంటుందన్నారు. మహిళా సంఘంలో అప్పు తీసుకున్న సభ్యురాలు ఒకవేళ చనిపోయి ఉంటే ఆమెకు సంబంధించిన అప్పు మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎస్‌జీఎఫ్ అండర్-19 సూపర్‌సెవన్ క్రికెట్ టోర్నీ

11 నుంచి జిల్లా ఆతిథ్యం

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : ఎస్‌జీఎఫ్ అండర్-19 జాతీయ స్థాయి సూపర్ సెవన్ బాల,బాలికల క్రికెట్ టోర్నీకి జిల్లా ఆతిథ్యమిస్తోంది. ఈ నెల 11 నుంచి 15 వరకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం, ఎండీసీఏ మైదానాల్లో ఈ టోర్నీలోని మ్యాచ్‌లను నిర్వహిస్తున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. ఎస్‌జీఎఫ్ జిల్లా, రాష్ట్ర సంఘాల ఆధ్వర్యంలో ఈ టోర్నీలోని ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి.

సమాచారం ఇచ్చారా.. లేదా?

అధికారుల గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : సమావేశానికి జిల్లాస్థాయి ఉన్నతాధికారులంతా హాజరు కావాలని చెప్పినా.. కొందరు అధికారులు గైర్హాజరు కావడం ఏమిటని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణకు హరితహారంపై జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఏడాది మొక్కలు నాటే కార్యాచరణ ప్రణాళిక తయారీపై శాఖల వారీగా వివరాలు సేకరించారు. ఈ తరుణంలో జిల్లా వైద్యారోగ్యశాఖ, జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారులు లేకపోవడంతో కలెక్టర్ స్పందిస్తూ అసలు సమాచారం ఇచ్చారా? లేదా అంటూ ఆరా తీశారు. వెంటనే సంబంధిత అధికారులను సమావేశానికి హాజరు కావాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

- **తప్పిదాలు లేకుండా ప్రణాళికలు :** ఈ ఏడాది చేపట్టబోయే తెలంగాణకు హరితహారంపై జిల్లా అధికారులంతా ఎలాంటి తప్పిదాలు లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సూచించారు. ఈ నెల 8 నాటికి గతేడాది నాటిన మొక్కలు, వాటిలో బతికిన వాటి వివరాలు, జియోట్యాగింగ్, ఇలా సమగ్ర వివరాలతో హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ తప్పనిసరి అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు సీహెచ్.గంగారెడ్డి, విజయ్‌కుమార్, డా.జి.దుర్గయ్య, ఎంవీ.రమణారావు, వెంకటేశ్వర్లు, మమత, డా.దిలీప్‌కుమార్, సోమిరెడ్డి, సరోజినీదేవి, సుచరిత, శారదాప్రియదర్శిని, ఖదీర్‌అహ్మద్, రాంచందర్, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

ఎస్సీ నిరుద్యోగులకు హౌస్ వైరింగ్‌లో శిక్షణ

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జాతీయ నిర్మాణ రంగ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ యువతకు ఎలక్ట్రికల్ హౌస్‌వైరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జాతీయ నిర్మాణ సంస్థ (న్యాక్) ఉమ్మడి జిల్లా సమన్వయకర్త పి.శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలలపాటు ఈ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కనీసం 8వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని అన్నారు. మూడునెలల శిక్షణకాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తరవాత ధ్రువపత్రం అందిస్తామని, ఉపాధి మార్గం కూడా చూపుతామని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత, ఆధార్, ఆహార భద్రత కార్డుల జిరాక్స్‌లు, 4 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఈ నెల 8 నుంచి 18లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు బండమీదిపల్లి సమీపంలోని న్యాక్ కేంద్రంలో సంప్రదించాలని, ఏవేని సందేహాలుంటే 9848274397, 8247300526 ఫోన్ నంబరులో సంప్రదించాలని కోరారు.

ముగిసిన ఉపసంహరణ గడువు

3 ఎంపీటీసీ స్థానాలకు బరిలో 8 మంది

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో మూడు మండల ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ) స్థానాలకు ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం ఉపసంహరణ పర్వం ముగిసింది. ఉపసంహరణల అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. మూడు ఎంపీటీసీ స్థానాలకుగాను మొత్తం 8 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మక్తల్ మండలం లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు, నర్వ మండలం కన్మనూరు స్థానానికి తెరాస, కాంగ్రెస్, స్వతంత్ర్య అభ్యర్థి బరిలో ఉన్నారు. అలాగే పాన్‌గల్ మండలం గోపాల్‌దిన్నె ఎంపీటీసీ స్థానానికి తెరాస, కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో నిలిచినట్లు జడ్పీ సీఈవో డి.కొమరయ్య తెలిపారు. ఎన్నికలు ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేటి చిత్రం



వరుస వయ్యారం.. నడక సింగారం

శనివారం సాయంసంధ్యా సమయంలో పెద్దచెరువు వద్ద ఆకట్టుకున్న దృశ్యమిది. అయిదు పక్షులు ఇలా నీటిపై తిరుగుతూ తమ విన్యాసాలతో ఆకట్టుకున్నాయి. ఒకదానివెంట మరొకటి, ఇలా వరుసగా క్రమం తప్పకుండా గాలిలో ఎగురుతూ చూపరులను కనువిందు చేశాయి. ఆ దృశ్యాన్ని 'ఈనాడు' క్లిక్ మనిపించింది.



నిండు చందురుడు ఒకవైపు.. నేను ఒకవైపు

చంద్రుడి వద్దకు వెళ్లాలనే తపనతో ఓ పక్షి ప్రయాణిస్తున్నట్లుగా కనిపిస్తుంది కదూ ఈ చిత్రం చూస్తుంటే. జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద శనివారం సాయంకాల సమయంలో 'ఈనాడు' కెమెరాకు చిక్కిన దృశ్యమిది.

చిత్రాలు : తాటిపాముల శంకర్, మహబూబ్‌నగర్

డీడీ విజయ్‌కుమార్‌ను దూషించిన వ్యక్తిపై చర్యలు

ఉద్యోగ ఐకాస డిమాండ్.. ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకుడు విజయ్‌కుమార్‌ను అకారణంగా పరుష పదజాలంతో దూషించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఆందోళన చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐకాస నాయకులు మాట్లాడుతూ వృత్తిపరమైన విషయాలలో జోక్యం చేసుకుంటూ ఫోన్‌లో తిట్టడంతో పాటు విధులకు ఆటంకం కలిగించాడని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వివిధ సంఘాల నాయకులు రామకృష్ణారావు, ఆర్. చంద్రానాయక్, రామకృష్ణాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బక్క శ్రీనివాస్, ప్రేమ్‌రాజ్, జ్ఞానేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలి



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు అందరూ నిబద్ధతతో పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో, స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యవేక్షణ చేస్తారని.. చర్యలు తీసుకుంటారనే ఆలోచనలను పక్కన బెట్టి విద్యార్థుల్లో ప్రమాణాలు పెంచేవిధంగా బోధన ఉండాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి నెలా సమీక్ష నిర్వహించుకొని బోధనలో మార్పులు, పాఠశాలల నిర్వహణపై చర్చించాలని కోరారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు హేమచంద్రుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లొద్దు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లొద్దంటూ జాతీయ మాలల ఐక్యవేదిక నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు చింతల వెంకటేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమం రాజ్యాంగ విరుద్ధమని పలు కమీషన్లు కేంద్ర ప్రభుత్వానికి నివేదికిచ్చాయన్నారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో కొన్ని పార్టీలు ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచిమిలక్ష్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగడ్డయాదయ్య, ఉపాధ్యక్షుడు డబ్బ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పాలకులు అమలు చేయాలి



సీపీఐ జెండాను ఎగురవేస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కందాళ రామకృష్ణ

పాలమూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రస్తుతం పాలనలో ఉన్న నాయకులు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కందాళ రామకృష్ణ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలో సీపీఐ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకుముందు ప్రజలకు అనేక రకాల హామీలను అందించారని, కాని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాంమోహన్, సురేష్, నాయకులు లక్ష్మణ్, బాలస్వామి, బస్వరాజ్, జగదీష్, వెంకట్రాములు, శంకర్, చంద్రమౌళీ, తదితరులు పాల్గొన్నారు.

12 మంది ఉద్యోగుల ఆరోగ్య స్థితిగతులపై సమీక్ష

10 మంది ఉద్యోగ విరమణకు కలెక్టర్ ఆమోదం



ఆరోగ్య, స్థితిగతులపై సమీక్షిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, డీఆర్వో, ఏవో, డీఎంహెచ్‌వో, అడిషనల్ డీఎంహెచ్‌వో తదితరులు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : అనారోగ్య పరిస్థితుల కారణంగా ఉద్యోగాన్ని తాము చేయలేమంటూ తమ వారసులకు వారి అర్హత ఆధారంగా ఉద్యోగ అవకాశం కల్పించాలంటూ జిల్లా కలెక్టర్‌కు దరకాస్తు చేసుకున్నవారి ఆరోగ్య స్థితిగతులపై శనివారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సమీక్షించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి కె. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. రజని, అదనపు డీఎంహెచ్‌వో డా. శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో ప్రేమ్‌రాజ్, సంబంధిత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మొత్తం 12 మందిని విచారించారు. ఇందులో 10 మంది కచ్చితమైన ఆధారాలు సమర్పించడంతో వారికి మాత్రమే అనుమతులు మంజూరు చేశారు. మిగిలిన ఇద్దరి పరిస్థితిపై విచారణ వాయిదా వేశారు. మహబూబ్‌నగర్ పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ రాంచందర్, జిల్లా పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రెండు విద్యుత్తు ఉప కేంద్రాలు మంజూరు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాకు రెండు విద్యుత్తు ఉపకేంద్రాలు మంజూరయ్యాయి. ఇందుకు అవసరమైన స్థలాలు కేటాయించాలని విద్యుత్తుశాఖ ఎస్‌ఈ రాముడు జిల్లా రెవెన్యూ అధికారి కె. వెంకటేశ్వర్లును కోరారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన ఎస్‌ఈ రాముడు డీఆర్వో కె. వెంకటేశ్వర్లుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ప్రభుత్వ భూముల కేటాయింపును పరిశీలించే కలెక్టరేట్‌లోని ఈ2-విభాగం సిబ్బందితో నారాయణపేట మండలంలో కొల్లంపల్లి, గండీడ్ మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లి గ్రామాల్లో భూముల వివరాలు ఆరా తీశారు. ఒక్కో ఉపకేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.7కోట్లు నిధులు కేటాయిస్తుందని ఎస్‌ఈ తెలిపారు. వీటిని సాధ్యమైనంత తొందరగా చేపడితే విద్యుత్తుకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

బుడగజంగాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : బేడ బుడగ జంగాల సమస్యలు తీర్చాలని ఆసంఘం నాయకులు శనివారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు వనం నాగేశ్వరరావు, పి.రాంబాబు, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో అప్పటి కమిషనర్‌కు దస్త్రం అందజేస్తున్న ఆర్డీవో లక్ష్మీనారాయణ (పాత)

హౌసింగ్ బోర్డు కాలనీవాసులు ఏళ్లుగా ఉన్న శ్మశానవాటిక సమస్య ఇక తీరిపోయిందనుకున్నారు.. ఎమ్మెల్యే స్వయంగా పూనుకుని స్థలం పరిశీలించడం, ఆర్డీవో చేతులమీదుగా గుర్తించిన భూమికి సంబంధించిన దస్త్రాలను కమిషనర్‌కు ఇప్పించడంతో శ్మశానవాటిక వచ్చినట్లే అని భావించారు.. కాని వారొకటి తలిస్తే.. నేతలు మరొకటి తలిచినట్లుగా పరిస్థితి ఉంది.. కొందరు నేతలు ఈ స్థలంలో శ్మశానవాటిక ఏర్పాటు చేయొద్దని, గ్రామ సమీపంలో పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతాయని, అవసరమైతే ఇతర అవసరాలకు వినియోగించాలంటూ అర్బన్ తహశీల్దారుకు వినతిపత్రం ఇవ్వడంతో ఏర్పాటు చేస్తారా లేదనా హౌసింగ్‌బోర్డు కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు..

– న్యూస్‌టుడే, పాలమూరు పురపాలకం

శ్మశానవాటిక స్థలంపై తకరారు

- ఎమ్మెల్యే పరిశీలించి ఆర్డీవోతో దస్త్రం ఇప్పించినా స్వాధీనం లేదు
- 'రియల్' ఎత్తుగడతో కబ్జాకు యత్నాలు

హౌసింగ్‌బోర్డు కాలనీవాసులు శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో అప్పన్నపల్లి నుంచి ఎదిర వెళ్లే మార్గంలో 92 సర్వే నంబర్‌లోని గైర్హాన్ భూమిని రెవెన్యూశాఖ సూచనలతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఆర్డీవో లక్ష్మీనారాయణ, అప్పటి కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్‌తో కలిసి గత నెల 18వ తేదీ పరిశీలించారు. సిర్వోనికుంటకు ఆనుకొని ఉన్న సుమారు ఎకరం భూమి శ్మశానవాటిక ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని అధికారులు వివరించడంతో ఎమ్మెల్యే ఈ భూమిని ఖరారు చేశారు. వెంటనే చదునుచేసి బోర్డు పాతి పురపాలికకు స్వాదీనం చేయాలంటూ అధికారిక దస్త్రాన్ని సైతం ఆర్డీఓ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అక్కడికక్కడే కమిషనర్‌కు ఇప్పించారు. ఇక శ్మశానవాటిక ఏర్పాటైందని హౌజింగ్‌బోర్డుకాలనీ వాసులు సంతోషించారు. అయితే ఆ సంతోషం ఎంతోకాలం నిలువలేదు. రెవెన్యూ అధికారులు భూమిని పూర్తిస్థాయి పంచనామా చేసి దస్త్రం పురపాలికకు పంపే క్రమంలోనే కొందరు నాయకులు అప్పన్నపల్లి వద్ద ఎమ్మెల్యే చూపిన భూమిలో శ్మశానవాటిక ఏర్పాటు చేయవద్దంటు తహశీల్దార్ ప్రభాకర్‌రావుకు వినతిపత్రం ఇవ్వడంతో కథ అడ్డం తిరిగింది. ఈ వ్యవహారం వెనుక ఎత్తుగడ ఉందని సమాచారం. చుట్టూ రియల్ వెంచర్లు, ప్లాట్లు ఉండడంతో శ్మశానవాటిక ఏర్పాటు చేస్తే ఇబ్బందులు వస్తాయని నాయకులు మొదట్లోనే నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాన్ని 'న్యూస్‌టుడే' అర్బన్ మండల తహశీల్దార్ ప్రభాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లింది. నిజానికి సర్వే నంబర్ 92లో ప్రభుత్వ భూమి ఉందని, ఒకప్పుడు ఓ వ్యక్తికి పంపిణీ చేస్తే అతను ప్రస్తుతం మోకాలో లేడని, అది గమనించే శ్మశానవాటికకు కేటాయించి దస్త్రం తయారు చేశామన్నారు. కొందరు వ్యక్తులు అక్కడ శ్మశానవాటిక వద్దని, ఇతర అవసరాలకు వినియోగించాలని వినతి పత్రం ఇచ్చారన్నారు. వినతిపత్రం వెనుక ఎలాంటి ఎత్తుగడ ఉన్నా తాము మాత్రం వెంటనే ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కంచె నిర్మించి బోర్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

భాజపాలో యువతకు ప్రాధాన్యం

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : భాజపాలో యువతకు తగిన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి స్పష్టం చేశారు. శనివారం పలువురు యువత భాజపాలో చేరారు. మహబూబ్‌నగర్‌లోని భాజపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో భీమశంకర్, సుబ్బారావు, ఉదయ్‌తేజ నాయక్ తదితరులను పార్టీలోకి ఆహ్వానించారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పి.సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్‌రెడ్డి, పి.రాజేందర్‌రెడ్డి, సుభాష్, శివనాయక్, సంపత్, శివకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు హైదరాబాదులో చాకలి పోరు గర్జన

మెట్టుగడ్డ : చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీలక్ష్మి నేతృత్వంలో ఆదివారం హైదరాబాదులో నిర్వహించనున్న చాకలి పోరు గర్జనకు జిల్లానుంచి అధికసంఖ్యలో తరలి రావాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పురుషోత్తం పిలుపునిచ్చారు. శనివారం ఆరఅండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీను, బుచ్చన్న, నగేశ్, రాఘవేందర్, నర్సిములు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన కేజీబీవీ క్రీడా అకాడమీల ఛాంపియన్‌షిప్ పోటీల్లో 14 పాయింట్లు సాధించి తృతీయ స్థానంలో నిలిచిన హన్వాడ కస్తూర్బా జట్టు

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ పట్టణం

కౌన్సిల్‌కు మీడియాను అనుమతించాలి : కాంగ్రెస్

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : పురపాలక కౌన్సిల్ సమావేశాలకు మీడియాను అనుమతించకుండా నిషేధిస్తూ గతేడాది ఏప్రిల్ నెలలో రాష్ట్ర పురపాలకశాఖ పరిపాలన విభాగం (డీఎంఏ) జారీ చేసిన సర్క్యులర్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేస్తూ శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ పురపాలక కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తమ పార్టీ కౌన్సిలర్లు లక్ష్మణ్‌యాదవ్, గంజి ఆంజనేయులుతో కలిసి ఆయన డీసీసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగం రూపొందించిన 19వ షెడ్యూల్‌లోని పత్రికా స్వేచ్ఛను తెరాస ప్రభుత్వం కాలరాస్తోందని, తెలంగాణ ఉద్యమంలో పత్రికలు, మీడియా పాత్రను ఆకాశానికి ఎత్తిన కేసీఆర్, తదనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యాక అదే పత్రికలను, మీడియాను దురుద్దేశంతో చూడడం సోచనీయమన్నారు. కౌన్సిల్ సమావేశాల్లో మీడియాను అనుమతిస్తే తాము చేస్తున్న తప్పులు, దోపిడీలు బహిర్గతం అవుతాయని పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ కౌన్సిల్ సమావేశాలకు మీడియాను అనుమతించకుండా పురపాలికలకు సర్క్యులర్ జారీ చేశారని ఆరోపించారు. మీడియా లేకపోవడంతో ప్రశ్నించే ప్రతిపక్షాల వాదన బయటకు రాకుండా పోతోందని విచారం వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని గమనించే హైకోర్టులో కాంగ్రెస్ పార్టీ తరఫున రిట్ పిటిషన్ దాఖలు చేశామన్నారు. న్యాయమూర్తి మహబూబ్‌నగర్ పురపాలక సంఘం నుంచి ఫిర్యాదు అందినందున వెంటనే అక్కడి కౌన్సిల్ సమావేశాలకు మీడియాను అనుమతించేలా ప్రభుత్వం మళ్లీ సర్క్యులర్ జారీ చేయాలంటూ ప్రభుత్వ తరఫు న్యాయవాదికి సూచించినట్లు రవికిషన్‌రెడ్డి తెలిపారు. మరో రెండు రోజుల్లో పురపాలక సంఘానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ అవుతాయన్నారు.

ప్రెస్ వాహనాలపై పోలీసుల దృష్టి

వీరన్నపేట, న్యూస్‌టుడే : మీడియాలో పని చేయకపోయినా చేస్తున్నట్లు వాహనాలపై ప్రెస్ అని రాసుకుంటున్నారని పోలీసు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రెస్ అని రాసి ఉన్న వాహనలను గుర్తించి నిలిపి వారి గుర్తింపు పత్రాలను పరిశీలిస్తున్నారు. మీడియా, పత్రికల్లో పని చేస్తున్నట్లు గుర్తింపు కార్డులు లేకపోతే వాహనలను సీజ్ చేసి న్యాయస్థానాలకు పంపిస్తున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

అనాథాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

ఏనుగొండ (వీరన్నపేట) : మహబూబ్‌నగర్ పురపాలిక పరిధిలోని ఏనుగొండలోని రెడ్‌క్రాస్ అనాథశ్రమంలో శనివారం ప్రకాశ్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ గ్రామీణ సీఐ పార్థసారథి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ నటరాజ్‌లు హాజరయ్యారు. ప్రకాశ్‌రెడ్డి సేవా సమితి అధ్యక్షులు కలాం పాషా, సభ్యులు సర్దార్‌బేగ్, సయ్యద్‌పాషా, అనాథాశ్రమం పర్యవేక్షకులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

రామచంద్రాపూర్ (మహబూబ్‌నగర్ గ్రామీణం) : సేంద్రీయ వ్యవసాయంపై మహబూబ్‌నగర్ మండలం రామచంద్రాపూర్ గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేంద్రీయ వ్యవసాయం ఎలా చేయాలో రైతులకు వ్యవసాయ శాఖ ఏడీ వెంకటేశ్ వివరించారు. సేంద్రీయ ఎరువును, కషాయాలను ఎలా తయారు చేయాలో ఏడీ వెంకటేశ్ స్వయంగా రైతులకు చూపించారు. ఏవో ఇస్రత్ సుల్తానా, గ్రామ సర్పంచి సాయమ్మ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నించండి

అప్పన్నపల్లి (వీరన్నపేట) : విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నించాలని అటవీ శాఖ రేంజర్ మహేందర్ కోరారు. శనివారం మహబూబ్‌నగర్ మండల పరిధిలోని అప్పనపల్లి హరితవనాన్ని విద్యార్థి పోలీస్ క్యాడెట్ విద్యార్థులు పరిశీలించారు. ఈ సదర్భంగా మహేందర్ హరితహారం అవసరాన్ని తెలియజెప్పారు. హరితవనంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను వివరించారు. డీఎస్పీ ఇమ్మాన్యుయేల్ విద్యార్థి దశలోనే విద్యార్థి పోలీస్ క్యాడెట్‌లో చేరడం ద్వారా క్రమశిక్షణతోపాటు జీవితంలో రాణించేందుకు దోహదం చేస్తుందని అన్నారు. ఆర్ఐ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పుర కార్మికులు

పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే : కనీస వేతనాలు పెంచి పర్మనెంట్ చేయాలన్న డిమాండ్‌తో గత మూడేళ్లుగా ఆందోళన బాటపట్టిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆయా పురపాలికలు, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులు శనివారం తమ డిమాండ్ల సాధన కోసం రాజధానిలో జరుగుతున్న మహాసభకు తరలి వెళ్లారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ మద్దతుతో ఆయా పురపాలికలు, నగర పంచాయతీల నుంచి ప్రత్యేక వాహనాల్లో రాజధానిలోని సుందరయ్య పార్కులో జరిగే బహిరంగసభలో పాల్గొనేందుకు బయలుదేరారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్‌అలీ పాల్గొన్నారు.

దేవరకద్ర బస్టాండ్ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ డివిజన్ పరిధిలోకి వచ్చే దేవరకద్ర ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు డీఎం రాజగోపాల్‌రావు తెలిపారు. బస్టాండ్ ఆధునికీకరణ కోసం గతంలోనే ఎమ్మెల్యే రూ.10 లక్షలు మంజూరు చేశారని, ఆ నిధులు సరిపోవడం లేదని మళ్లీ శనివారం ఆయన నివాసంలో కలవగా అదనంగా మరో రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే మంజూరు చేసిన రూ.15 లక్షల వ్యయంతో దేవరకద్ర బస్టాండ్ మైదానాన్ని, అలాగే ప్లాట్‌ఫామ్‌లను సీసీతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. టీఎంయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యేను కలిసినట్లు డీఎం చెప్పారు.

ఎస్సీ కార్పొరేషన్ భూములను పరిరక్షించాలి

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీలో ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన భూమిని పరిరక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం తెలంగాణ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిరక్షణలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చూపొద్దని నినాదాలు చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న పలువురిని పోలీసులు స్టేషన్‌కు తరళించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ విషయమై దళిత సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను కలిసి విన్నవించారు. వివిధ దళిత సంఘాల నాయకులు బోయపల్లి నర్సింహులు, ఎల్.రమేశ్, జి.గోపాల్, బాలరాజు, మంత్రి నర్సింహ్మాయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నదర్పల్లిలో సమస్యల పరిశీలన

చిన్నదర్పల్లి (హన్వాడ) : చిన్నదర్పల్లిలోని సమస్యలను టీమాస్ సభ్యులు శనివారం పరిశీలించారు. జిల్లా సంఘం అధ్యక్షుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలో తిరిగిన వారు తాగు నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు విష్ణు, బాలరాజ్, చెన్నకేశవులు, భీమయ్య, సుజాత, రాంగ్యా, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు. చిన్నదర్పల్లిలోని సమస్యలన్నీ పురపాలక సంఘం అధికారులు పరిష్కరించాలని వారు పేర్కొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలి

వీరన్నపేట : విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ కోరారు. శనివారం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించగా 29 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బీబీ జైనబ్, అధ్యాపకులు మంజుల, హుమేరసయిద్, మెర్సీ వసంత, పుష్పలత, రెడ్‌క్రాస్ ఛైర్మన్ నటరాజ్, ఉపాధ్యాక్షులు డా.శామ్యూల్, కోశాధికారి జగపతిరావు, సభ్యులు డా.ప్రతిభ, డా.మంజుల తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం : అరుణ్‌సాగర్ అవార్డు పొందిన హెచ్ఎంటీవీ ప్రతినిధి నరేంద్రచారిని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ శనివారం సన్మానించారు. ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరం అనంతరం సత్కరించారు.

రాష్ట్రస్థాయి అథ్లెట్‌కు అభినందన

మహబూబ్‌నగర్ క్రీడలు : మోతీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. డి.శ్రీధర్ 8వ తరగతి ఈనెల 7న హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకుగాను జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్, పీఈటీ బాల్‌రాజ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

పాలమూరు పురపాలకం : పురపాలికలోని 14వ వార్డు పరిధిలోకి వచ్చే శివశక్తినగర్, తెలుగుగేరి ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆ వార్డు కౌన్సిలర్, భాజపా పట్టణ శాఖ అధ్యక్షుడు రతంగ్‌పాండురెడ్డి శనివారం పరిశీలించారు. ఒక్కో కేంద్రానికి చేరుకొని పిల్లల సంఖ్యను, హాజరు పట్టికలో నమోదైన సంఖ్యను తనిఖీ చేశారు. కేంద్రాల్లో పిల్లల సంఖ్య తక్కువగా ఉండడంతో సంఖ్యను పెంచాలని సూచించారు.

మహబూబ్‌నగర్ టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446204; **జడ్పీ కార్యాలయం:** 242858; **వాటర్ సప్లై:** 9849906807; **ప్రభుత్వాసుపత్రి నెం:** 241111; **రైల్వే ఎంక్వయిరీ నెం:** 223777;
విద్యుత్ ఎంక్వయిరీ నెం: 241666, 243555, 243666; **అంబులెన్స్ నెం:** 108, 242354; **మ.నగర్ ఎమ్మార్వో ఆఫీస్ నెం:** 9849904197; **ఆర్టీసీ ఎంక్వయిరీ నెం:** 243888; **మున్సిపల్ కార్యాలయం:** 242346;
పోలీస్ స్టేషన్ 1 టౌన్: 276333; **2 టౌన్:** 223333; **రూరల్:** 271033; **పోలీస్ కంట్రోల్ రూం:** 100, **మహిళలు వేధింపుల ఫిర్యాదు:** 1091**కలెక్టర్ కార్యాలయం:** 245377; **అగ్రికల్చరల్ ఆఫీస్ నెం:** 242203; **ఫైర్ స్టేషన్ :** 101;

మహబూబ్‌నగర్

వ్యవసాయం పరిఢవిల్లాలి : కలెక్టర్


జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరితతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ ఏడాది పాలమూరులో వ్యవసాయం పరిఢవిల్లాలలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. తెలంగాణ అగ్రి డాక్టర్స్ దైనందిని, కాలమానినిలను జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు శ్రేయస్సుకు వ్యవసాయశాఖ అధికారులు, అగ్రి డాక్టర్స్ అంతా సమష్టిగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ఈ ఏడాది వ్యవసాయశాఖ లక్ష్యాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత, కన్సల్‌టెంట్ రఘురాములు, అగ్రిడాక్టర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

కలెక్టరేట్ : విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లు కోరారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ టీఎస్) దైనందిని, కాలమానినిలను ఎస్‌టీయూ టీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు, నేతలు జి.శశిధర్, ఎం.రాజేష్‌కుమార్, డీజీహెచ్ అమ్మన్న, ఏ.వెంకటేశ్వర్లు, విజేందర్, ఖుద్రతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ (న్యాయవిభాగం) : న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరికృష్ణభూపతి, అదనపు జిల్లా న్యాయమూర్తి కె.రాధాదేవి శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోటేశ్వర్‌రెడ్డి, పరిపాలన అధికారులు దుర్గప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పశుసంవర్ధకశాఖ ఉద్యోగులు..

మహబూబ్‌నగర్ (వ్యవసాయం) : పశుసంవర్ధకశాఖలో పని చేసే నాలుగో తరగతి ఉద్యోగుల కాలమానిని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. అనివారం సాయంత్రం ఎమ్మెల్యే జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పశుసంవర్ధక శాఖ అధికారి డా.దుర్గాప్రసాద్, ఇతర అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం..

కలెక్టరేట్ : తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం (గిరిజన) క్యాలెండర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, సంఘం నాయకులు ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌కోట శ్రీనివాసులు, నాయకులు కె.రమణయ్య, గొల్లపల్లి రాములు, యన్.జములన్న, కృష్ణ, సీహెచ్.కుమార్, బి.వెంకటేష్, వెంకట్, మహేశ్, జానకమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు పాటల పోటీలు

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : అమ్మ కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ టౌనుహాలులో రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు బాలచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని, భక్తి, సినీ, తెలంగాణ, జానపద పాటలు ఆలపించవచ్చని పేర్కొన్నారు.

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాసవి విద్యార్థి వసతి గృహంలో నిర్వహించిన ఆటల పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పెండ్యాల లత మాట్లాడుతూ జనవరి 26 పురస్కరించుకుని ఆటల పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. వాసవిక్లబ్ జోన్ ఛైర్మన్ కొట్ర శిరీష, కార్యదర్శి సంబు సంధ్య, కోశాధికారి పెండ్యాల మాధవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

9న మండల సర్వసభ్య సమావేశం

హన్వాడ, న్యూస్‌టుడే : హన్వాడ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 9న మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఎంపీడీవో నట్‌రాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశం ఉంటుందని సభ్యులు హాజరు కావాలని కోరారు.

నవాబుపేట ఎంఈవో బాధ్యతలపై చర్చ

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : నవాబుపేట మండల విద్యాధికారిగా ఇన్‌ఛార్జి బాధ్యతలను సీనియర్లకు అప్పగించేందుకు చర్యలు మొదలయ్యాయి. కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి సమావేశమయ్యారు. ఎంఈవోగా పని చేసిన అనంతప్పను సస్పెండ్ చేయడానికి గల కారణాలను వివరించారు. ఈ నేపథ్యంలో సీనియర్లకు బాధ్యతలు అప్పగించేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు సమాచారం. ఈ క్రమంలో నవాబుపేట మండలానికి ఇన్‌ఛార్జి ఎంఈవో ఎవరనే విషయంపై సోమవారం స్పష్టత రానుంది. ఇదిలా ఉండగా అనంతప్పకు మెయిల్‌తో పాటు పోస్ట్ ద్వారా సస్పెన్షన్ ఉత్తర్వులను పంపించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి తెలిపారు.

రాయితీ ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోవాలి

గండీడ్, న్యూస్‌టుడే : మండలంలోని రైతులు రాయితీ ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసుకొని గండీడ్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన రైతులు పట్టాపాసు పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ కొటేషన్, ఫొటోతోపాటు దరఖాస్తు ఫారంపై తహశీల్దార్, ఎంపీడీవో సంతకాలంతో ఈ నెల 10లోపు వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఎస్టీ, ఎస్సీ, సన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నంచర్ల (గండీడ్) : రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నంచర్ల డీసీఎంఎస్ కార్యాలయంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సకాలంలో బిల్లులు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, జడ్పీటీసీ లక్ష్మి, వైస్ ఎంపీపీ రాధ, గాధిర్యాల్ ఎంపీటీసీ సత్యమ్మ, నాయకులు కెఎంనారాయణ, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.


కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..


చౌదర్‌పల్లి పాఠశాలలో ఉపాధ్యాయులుగా విద్యార్థులు

చౌదర్‌పల్లి (మహబూబ్‌నగర్ గ్రామీణం) : మహబూబ్‌నగర్ మండలం చౌదర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. సర్పంచి లక్ష్మమ్మ విద్యార్థులను అభినందించారు. ఉపసర్పంచి కూర్మయ్య, ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, ఉపాధ్యాయులు వాసుదేవుడు, జయమ్మ, చెన్నయ్య, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీరన్నపేట : పట్టణంలోని టీడీ గుట్ట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి ఏఎంవో హేమచంద్రుడు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నగదు రహితంపై అవగాహన

గండీడ్, న్యూస్‌టుడే : రైతులు రుపే కార్డులను ఉపయోగించి లావాదేవీలను జరుపుకోవాలని పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మదాబాద్ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ తిరుపతయ్యలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులకు నగదు రహితంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జులు అక్షిత్, శిరీష, సీఈవో ఆశన్న, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిరసన హక్కును కాలరాస్తున్న ప్రభుత్వం

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : ప్రజాసమస్యలపై ప్రశ్నించే వారిపై చట్టం 30ని అమలు చేస్తూ భయాభ్రాంతులకు గురి చేయటం సరికాదని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహయ్య అన్నారు. శనివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరసనలు, ధర్నాలతో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లే హక్కును కాలరాస్తుందని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. సంఘం జిల్లాఅధ్యక్షుడు బాలరాజు, ప్రేమ్‌కుమార్, నరేందర్, లక్ష్మయ్య, బాలకిష్టయ్య, ఆంజనేయులు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై దాడులు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ మండల పరిధిలోని ఎదిర గ్రామంలోని బెల్టు దుకాణాలపై శనివారం దాడులు నిర్వహించినట్లు మహబూబ్‌నగర్ గ్రామీణ ఎస్ఐ ఖాజాఖాన్ తెలిపారు. చంద్రకాంత్‌రెడ్డి, చిన్నయ్యలకు చెందిన కిరాణ షాపుల్లో మద్యం అమ్మకం చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. వారి నుంచి 88 సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులకు అప్పగిస్తామని చెప్పారు.

జడ్చర్ల

రాయితీ ట్రాక్టర్ల కోసం దరఖాస్తులు

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం అర్హులైన రైతులకు రాయితీపై ట్రాక్టర్లను అందజేస్తున్నట్లు జడ్చర్ల మండల వ్యవసాయాధికారి నిశాంత్ ప్రకటనలో తెలిపారు. ఇందుకు ఈనెల 10వరకు స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని రైతులను కోరారు. ఇందుకు రైతులకు రెండున్నర ఎకరాల పొలం ఉండాలని పట్టాదారుపుస్తకం, ఆధార్ కార్డు వివరాలు దరఖాస్తులతో సమర్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు గ్రూపులకు 95శాతం రాయితీ, వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకొన్న వారికి 50శాతం రాయితీపై ప్రభుత్వం ట్రాక్టర్లను అందజేస్తున్నట్లు ఏవో తెలిపారు.

అయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి

నవాబ్‌పేట, న్యూస్‌టుడే : గజ్వేల్‌లో ఆదివారం సీపీఎస్ ఉద్యోగులు నిర్వహించే అయుత ధర్మదీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల టీసీపీఎస్ అధ్యక్షుడు పాశం గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానం నుంచి ఉదయం 7గంటలకు ప్రత్యేక బస్సులు బయలుదేరునని చెప్పారు. కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించాలి



విద్యార్థిని శ్రావణిని అభినందిస్తున్న జీహెచ్‌ఎం

వల్లూర్(జడ్చర్ల పట్టణం), న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించాలని జీహెచ్‌ఎం ఊర్మిళాజ్యోతి అన్నారు. శనివారం జడ్చర్ల మండలంలోని వల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికపై అభినందించారు. ఇటీవల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈనెల 8, 9 తేదిల్లో హైద్రాబాద్‌లో నిర్వహించే పోటీలలో అండర్-12 విభాగం పరుగ పందెం పోటీల్లో విద్యార్థి చిన్న, అండర్-14 విభాగం షాట్ పుట్ పోటీలలో విద్యార్థిని శ్రావణి పాల్గొంటారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్, ఉపాధ్యాయులు అప్పారావు, అబ్దుల్లా, వెంకటేశ్వర్లు, రాఘవేందర్, కృష్ణయ్య, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకు తరలిన కార్మికులు

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : తాత్కాలిక వేతనంపై పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వం వేతనాలు పెంచాలని కోరుతూ నిర్వహించే రాష్ట్ర రెండవ మహాసభలకు బాదేపల్లి నగరపంచాయతీ కార్మికులు తరలివెళ్లారు. మున్సిపల్‌వర్కర్స్, ఎంప్లాయిస్ సంఘం(సీఐటీయూ అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన సభకు బాదేపల్లి నుంచి దాదాపు 70కార్మికులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, చంద్రయ్య, శ్రీనివాసులు, కేశవులు, భారతి, లక్ష్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.

బార్ అండ్ రెస్టారెంట్ నిలుపుదల చేయాలని వినతి



ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే : బాదేపల్లి నగర పంచాయతీలోని బంగారు మైసమ్మ ఆలయం, విద్యాసంస్థల సమీపంలో ఏర్పాటు చేయనున్న బార్ అండ్ రెస్టారెంట్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం జడ్చర్లలో ఎక్సైజ్ సీఐ ఖాలీద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆలయం, విద్యాసంస్థలు ఉన్న ప్రాంతంలో బార్ ఏర్పాటు చేయడం సరికాదని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యుడు జంగయ్య, మండల అధ్యక్షుడు వినోద్, నాయకులు బాల్‌రాజు, యాదయ్య, శ్రీశైలం, రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన జడ్చర్లకు చెందిన శాంత కుటుంబ సభ్యులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్సపొందుతూ జడ్చర్లకు చెందిన పత్రిక విలేకరి సతీమణి మెడిపల్లి శారద మృతిచెందింది. ఆమె కుటుంబ సభ్యులకు మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, మల్లురవి, ఎడ్మకిష్టారెడ్డి, జడ్చర్ల, మిడ్జిల్ మండలాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని పరామర్శించారు.

సమస్యలు ఇలా.. స్పందించకుంటే ఎలా

ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయేందుకు చేపట్టిన 'ఈనాడు వాట్సాప్' కార్యక్రమానికి చక్కని స్పందన లభిస్తోంది. పాఠకులే పాత్రికేయులై తమ ప్రాంత సమస్యల వివరిస్తూ అందుకు అద్దం పట్టే చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపిస్తున్నారు. ఇలా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సమస్యల చిత్రాలను 'న్యూస్‌టుడే' అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవచూపింది. ఆ వివరాలు ఇవీ.. - న్యూస్‌టుడే, మిడ్జిల్

వాట్సాప్ నంబర్లు జడ్చర్ల గ్రామీణం : 80085 73899, జడ్చర్ల పట్టణం : 80085 73901, బాదేపల్లి : 97034 07400, నవాబుపేట : 80085 73904, మిడ్జిల్ : 80085 73903, బాలానగర్ : 80085 73902, రాజాపూర్ : 98494 94422

వృథా తప్పదు వ్యధ



సమస్య: తాగునీటి వసతి మెరుగునకు బోరు బిగించినా ట్యాంకు లేకపోవడంతో వృథాగా పోతున్నాయి. తాగునీటి వనరులు ఉన్నా పట్టించుకోవడం లేదు. బోరుబావి వద్ద ట్యాంకు నిర్మాణానికి పంచాయతీ చర్యలు తీసుకోవాలి.

-వెంకటయ్య, బైరంపల్లి.

సమాధానం: నిధుల కొరత కారణంగా పనులు చేపట్టలేక పోతున్నాం. సమస్యను మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి కాలనీలో మినీవాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాం.

-మణెమ్మ, సర్పంచి.

రాత్రిళ్లు అంధకారమే



సమస్య : గ్రామంలో ప్రధాన రహదారిపై రూ. 1. 25లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆకాశదీపం మరమ్మతులు లేక నిరూపయోగంగా మారింది. గుత్తేదారు పాతి వదిలేయడంతో నిర్వహణ లేక కొంతకాలానికే నిరుపయోగంగా మారాయి.

-పాండు, దోనూరు.

సమాధానం: అప్పట్లో పనులు దక్కించుకున్న గుత్తేదారు ఏర్పాటు చేశారు. అనంతరం వాటి నిర్వహణ విస్మరించడంతో వృథాగా మారింది. పలుమార్లు అధికారులకు విన్నవించాం, వెంటనే మరమ్మతులు చేయించేలా చూస్తాం.

-అలివేల, సర్పంచి.

సీసీ రహదారే మురుగుకాల్వ

సమస్య: సీసీ రహదారిపైనే మురుగునీరు పారుతూ దుర్గంధ భరితంగా మారుతున్నాయి. అధికారులు స్పందించి మురుగునీటి కాల్వలు నిర్మాణం చేపట్టాలి. పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు.

-వెంకటయ్య, బోయినిపల్లి.

సమాధానం: నిధుల కొరత అభివృద్ధి పనులకు ఆటంకంగా మారుతున్నాయి. ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెబుతున్నా పట్టించుకోవడం లేదు. సమస్యను మండల అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడతాం.



-శశికళ, సర్పంచి.

సిబ్బంది లేక ఆసుపత్రి మూత



సమస్య: గ్రామంలో రూ. లక్షలు ఖర్చు పెట్టి మూగజీవాలకు వైద్యం అందించేందుకు భవనం నిర్మించినా సిబ్బంది లేకపోవడంతో నిరూపయోగంగా మారింది. రూ. వేలు ఖర్చు పెట్టి ఉపాధి కోసం కొనుగోలు చేసిన పాడి ఆవులకు వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి.

-రవిందర్‌గౌడ్, బోయినిపల్లి.

సమాధానం: సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం, స్థానికంగా వైద్యం అందించేందుకు సిబ్బంది నియామకానికి సత్వర చర్యలు తీసుకుంటాం. తాత్కాలికంగా సిబ్బందిని నియమిస్తాం.

-రఘురాం, మండల పశువైద్యాధికారి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

బాదేపల్లి న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన జడ్చర్లలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. జడ్చర్ల పట్టణానికి చెందిన షేక్ హుసేన్ (40) తన ద్విచక్ర వాహనంపైన నేతాజీ కూడలి నుంచి సిగ్నల్‌గడ్డ ప్రాంతానికి వెళ్తుండగా కారు ఢీకొంది. వాహనంపై నుంచి పడిపోయిన హుసేన్ కుడికాలు పూర్తిగా దెబ్బతినడంతో స్థానికులు మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై ఎస్సై లక్ష్మీనర్సింహులును సంప్రదించగా ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

దంతవైద్య శిబిరం విజయవంతం


జడ్చర్ల పటణం: ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, ఎస్‌వీఎస్ దంత వైద్యకళాశాల ఆధ్వర్యంలో శనివారం బాదేపల్లి లోని రాజీవ్‌నగర్‌కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. దంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు టూత్‌పేస్ట్, బ్రెష్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు శ్రీరాం, ఈశ్వర్, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు పద్మలీలా, ఎస్‌వీఎస్ పీఆర్వో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణాలు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించండి

బోయినిపల్లి(మిడ్జిల్), న్యూస్‌టుడే : స్వయం ఉపాధికి స్త్రీనిధి పథకంలో తీసుకున్న రుణాలను నెలనెలా సక్రమంగా చెల్లించి సంఘాల బలోపేతంలో భాగస్వాములు కావాలని స్త్రీనిధి మేనేజరు అన్నపూర్ణ, శిక్షణ మేనేజరు భాగ్యలక్ష్మి కోరారు. శనివారం మండల పరిధిలోని బోయిపల్లి, చిల్వేరులో ఇందిరా క్రాంతి పథకం ద్వారా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాల వసూళ్లు చేయాలంటూ చెల్లించని సంఘాల మహిళలతో మాట్లాడారు. రుణాల చెల్లింపులో బాధ్యతగా వ్యవహరించాలని, కాలయాపన చేస్తే మిగతా సంఘాలపై ప్రభావం పడుతుందన్నారు. కార్యక్రమంలో సీసీ యాదమ్మ, ఆయా గ్రామసంఘాల అధ్యక్షుడు వరలక్ష్మి, కల్పన పాల్గొన్నారు.

చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అమ్మాపురం(నవాబ్‌పేట), న్యూస్‌టుడే : రైతు భూసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న రెండవ విడత భూశుద్ధీకరణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల రైతు సమన్వయకమిటీ అధ్యక్షుడు ఉమాపతిరెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని అమ్మాపురంలో ఏర్పాటు చేసిన భూశుద్ధీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా రైతులు భూసమస్యలతో సతమతమౌతున్నారని వాటిని పరిష్కరించడానికే భూశుద్ధీకరణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ సర్వే ఆధారంగానే రైతులకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూసమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపతహశీల్దార్ ఆజంఅలి, మాజీ సర్పంచి అంతయ్య, వెంకటయ్య, రామకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



1-బి పత్రాలను అందజేస్తున్న అధికారులు

20వ రోజుకు చేరిన ఆందోళన



రోడ్డుపై నిలబడి ఆందోళన చేస్తున్న ఆందోళనకారులు

నవాబ్‌పేట, న్యూస్‌టుడే : పాత మండలంలోనే కొనసాగించాలని విలీన గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళన 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని మరికల్‌లో అఖిలపక్ష నాయకులు, గ్రామస్థులు ప్రధాన రహదారిపై నిలబడి నవాబ్‌పేట వద్దు కుల్కచెర్ల ముద్దు అంటూ నినాదాలు చేశారు. విలీన గ్రామాలుగా ఉండడంతో తమ గ్రామాలు అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిపోయాయన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తమ సమస్యను వెంటనే పరిష్కరించి పాత మండలం కుల్కచెర్లలోనే తమ గ్రామపంచాయితీలను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. లేని ఎడల తమ ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటయ్య, రామ్మోహన్‌శర్మ, వెంకటేశ్, చెన్నయ్య, జహంగీర్, కృష్ణయ్య, శ్రీను, రాములు, సుధాకర్‌గౌడ్, కృష్ణాచారి పాల్గొన్నారు.

జడ్చర్ల

పశువులకు టీకా కార్యక్రమం

మిడ్జిల్, న్యూస్‌టుడే : పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తుగా టీకాలు ఇస్తున్నట్లు మండల పశువైద్యాధికారి రఘురాంకుమార్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సిబ్బందితో కలిసి ఆవులు, గేదెలకు టీకాలు ఇస్తున్నామన్నారు. అన్ని గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు ఇస్తున్నామని అన్నారు.

రాష్ట్ర బృందాల తనిఖీ


దస్త్రాలను పరిశీలిస్తున్న అధికారులు

నవాబ్‌పేట, న్యూస్‌టుడే : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను శనివారం కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కాకర్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల, నవాబ్‌పేట కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను తనిఖీ చేశారు. రాష్ట్ర పరిశీలకులు పి. కృష్ణమోహన్, కృష్ణయ్యలు ఆయా పాఠశాలల్లో త్రీఆర్స్ కార్యక్రమం, సీసీఈ అమలుతీరును, విద్యార్థుల బ్యాగు బరువు, సీసీఈ అమలులో ఉపాధ్యాయలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ,విద్యార్థుల సామర్థ్యాలను, మూల్యాంకన విధానాన్ని, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును, పాఠశాల దస్త్రాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన మెనును పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపాల్ గైర్హాజరు కావడంతో సరైన సమాచారం అందించడంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తడబడ్డారని చెప్పారు. కస్తూర్బా నిర్వహణ సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శనలు


ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు

జడ్చర్ల గ్రామీణం ,న్యూస్‌టుడే : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వ్యక్తిత్వ వికాసం కోసం చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకొన్నది. శనివారం జడ్చర్ల మండలంలోని బురెడిపల్లిలో ఉన్న శ్లోక పాఠశాల విద్యార్థులు ఆంగ్లంపై పట్టు, సాంఘీక, సామాన్యశాస్త్రం, గణితం, హిందీభాషకు సంబంధించిన పలు ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో పాటు పలు అంశాలపై చక్కగా ఉపన్యసించారు.

12న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

రాజాపూర్ : స్వామి వివేకానందుని 155వ జయంతిని పురస్కరించుకుని ఈనెల 12న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను మండల పరిధిలోని కల్లెపల్లిలో పలుగుమీది తండాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు ఒక రోజు ముందే ఆటస్థలానికి చేరుకోవాలని, వారికి కావాల్సిన ఏర్పాట్లను సమకూర్చినట్లు తెలిపారు.

తెరాసకు ఓటమి భయం


మిడ్జిల్, న్యూస్‌టుడే : ప్రజా, రైతు వ్యతిరేక పాలనతో నియంత పాలన సాగిస్తున్న తెరాసకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో ప్రతిపక్షపార్టీలపై తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారని జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శి సాయిలు, కార్యదర్శి సంపత్‌కుమార్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమిలేదని, అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తమ అక్రమాలు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలపై విమర్శలకు దిగుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన తెరాస కార్యకర్తల సభలో మంత్రి సమక్షంలో పార్టీశ్రేణులు, కళాకారులు ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని స్థాయి మరిచి తమ ఇష్టానుసారంగా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, యువజన అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీసెల్ అధ్యక్షుడు జహంగీర్, నాయకులు శంకర్, అశోక్‌కుమార్, రవిందర్, చంద్రమౌళి ఉన్నారు.

ఇంటర్మీడియట్‌కు గిరిజన విద్యార్థులు దరఖాస్తులు

బాలానగర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని వివిధ గిరిజన గురుకుల విద్యాలయాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఇంటర్మీడియట్‌కు దరఖాస్తులు కోరుతున్నట్లు బాలానగర్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి తెలిపారు. గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఐఐటీ హైదరాబాద్, సీఓఈ హైదరాబాద్, వరంగల్, ఎస్ఓఈ ఖమ్మంలో నిర్వహిస్తున్న గిరిజన గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్‌లో చేరేందుకు ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు చరవాణి: 9490957312 నెంబరును సంప్రదించాలని కోరారు.

పట్టా పత్రాలు అందజేత

కొత్తపల్లి(మిడ్జిల్), న్యూస్‌టుడే : భూముల సమగ్ర గుర్తింపు, వివాదాలకు రహితంగా ఉండేందుకు చేపట్టిన భూసమగ్ర సర్వే అన్నదాతకు లాభదాయకంగా మారిందని తహశీల్దార్ పాండునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపల్లిలో భూసమగ్ర సర్వేకు సంబంధించి రైతులకు పట్టా దృవీకరణ పత్రాల పంపిణీ చేపట్టారు. గ్రామంలో పూర్తిస్థాయిలో సర్వే చేపట్టడంతో పాటు సందేహాలను నివృతి చేయడం ద్వారా రైతులకు అన్ని విదాలా లాభం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో సమగ్రంగా సర్వే చేపట్టామని, భూసమస్యలు తలెత్తవని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి అనురాధా, ఎంపీటీసీ శివప్రసాద్, ఉపతహశీల్దార్ మాధవి, సీనియర్ సహాయకులు నర్సింగ్, వీఆర్వో విష్ణు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.


పట్టాపత్రాలు అందజేస్తున్న తహశీల్దార్

ముగిసిన బ్రహ్మోత్సవాలు

వెలుగొమ్ముల(మిడ్జిల్), న్యూస్‌టుడే : మండల పరిధిలోని వెలుగొమ్ముల గ్రామ శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఛైర్మన్ నాగేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఉత్సవాలకు మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శనివారం జరిగిన హుండి లెక్కింపులో రూ. 10,200 వచ్చినట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, లక్ష్మమ్మ, చెన్నయ్య, మోహన్‌రెడ్డి, సాయిలు, లక్ష్మారెడ్డి, దత్తాత్రేయులు, శంకరయ్య, జైపాల్‌రెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

ఎన్మనగండ్ల పాఠశాలలో స్వయంపాలన


ఉపాధ్యాయులైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎన్మనగండ్ల(నవాబ్‌పేట), న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఎన్మనగండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు విద్యాబోధనలు చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు నర్సింహారావు, విద్యా కమిటీ ఛైర్మన్ చెన్నయ్యలు పరిశీలించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి భూమిపూజ


భూమిపూజ చేస్తు న్న ఎంపీపీ, సర్పంచి

బాలానగర్, న్యూస్‌టుడే : బాలానగర్ గ్రామంలోని దళితవాడలో శనివారం అంగన్‌వాడీ భవనానికి ఎంపీపీ భాగ్యమ్మ, బాలానగర్ సర్పంచి శాంతినాయక్ భూమిపూజ చేశారు. రూ. 6.50 లక్షలతో నిర్మించనున్నట్లు ఎంపీపీ భాగ్యమ్మ తెలిపారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వెంకటాచారి, శ్రీనివాసరావు, నర్సింహులు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే : పాలాది మాణిక్యప్రభు మోమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో కావేరమ్మపేట పంచాయితీ మైదానంలో ఈనెల 9, 10 తేదీల్లో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ రామ్మోహన్ అన్నారు. శనివారం జడ్చర్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ప్రతి సంవత్సరం వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులు తమ జట్ల పేరు నమోదు చేసుకోవాలన్నారు. వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి 15వేలు, ద్వితీయ బహుమతి 10వేలు ఉందన్నారు. వాలీబాల్ పోటీల ప్రారంభానికి జిల్లా ఎస్పీ అనురాధ, భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా నిర్వాహకులు శాంతికుమార్ వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, ఇర్ఫాన్, నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన కేజీబీవీ క్రీడా అకాడమీల ఛాంపియన్‌షిప్ పోటీల్లో 7 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచిన నవాబుపేట కస్తూర్బా జట్టు.

- న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ పట్టణం

భూశుద్ధీకరణతో అక్రమాలకు తావుండదు

రాజాపూర్ న్యూస్‌టుడే : ప్రభుత్వం చేపట్టిన భూ శుద్ధీకరణతో భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, అక్రమాలకు సైతం తావుండదని తహశీల్దార్ నర్సింగ్‌రావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని దొండ్లపల్లిలో నిర్వహించిన భూ శుద్ధీకరణలో సంబంధిత రైతులకు భూమి దస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి లింగమ్మ, వీఆర్ఓ, గ్రామ రైతులు పాల్గొన్నారు.


భూమి పట్టా దస్త్రాలను రైతులకు అందజేస్తున్న తహశీల్దార్ నర్సింగ్‌రావు

కొడంగల్

ఆలయంలో ప్రత్యేక పూజలు

తిమ్మాయిపల్లి, కోస్గి: గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి అమరేశ్వర్‌స్వామి తెలిపారు. ఈ మేరకు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి పూజల్లో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో వచ్చిన తొలి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్తు... తగ్గుతున్న భూగర్భజలాలు


బోరు నుంచి పుష్కలంగా వస్తున్న సాగునీరు

మద్దూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఈ నెల 1 నుంచి వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా అందిస్తుండడంతో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని సంతోష పడుతున్న తరుణంలో, మరో పక్క విషాదఛాయలు కనిపిస్తున్నాయి. సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతంలో వ్యవసాయం వర్షాధారంపై ఆధారపడి ఉంది. చెరువులు, కుంటలు, భూగర్భజలాలతోనే వ్యవసాయం సాగుతుంది. నాలుగేళ్లుగా కొడంగల్ నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. ఈ ఏడాది మద్దూరు, కోస్గి మండలాల్లో సాధారణ వర్షాపాతం నమోదైంది. వరుస కరవు పరిస్థితులతో కురిసిన వర్షాలకు భూగర్భజలాలు కొద్దిపాటిగా పెరిగాయి. కానీ కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల్లో సాధారణ వర్షాలు లేక కుంటలు, చెరువులు వెలవెలబోతున్నాయి. నియోజకవర్గంలో అంతంత మాత్రంగా ఉన్న భూగర్భజలాలను 24గంటల విద్యుత్తుతో రైతులు అవగాహన లేక తోడేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిరంతర విద్యుత్తును రైతులు సద్వినియోగ పర్చుకుంటే సాగు చేసిన పంటలకు చివరి వరకూ నీరందించవచ్చు. నిరంతర విద్యుత్తుతో రైతులు ఈ ఏడాది వరి పంట సాగు ఎక్కువగానే చేస్తున్నారు. ఇప్పుడు సాగు చేసిన వరి పంటకు ఏప్రిల్ చివరి వరకు నీరందించవలసి ఉంటుంది. నియోజకవర్గంలో ఏటా సాధారణంగా రబీలో 6600 హెక్టార్ల సాగు అవుతుంది. ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువగానే సాగు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. నాలుగు నెలల పాటు ఉన్న కొద్దిపాటి నీటి వనరులను కాపాడుకుంటూ, విద్యుత్తును ఆదా చేయవలసిన బాధ్యత రైతులపైనే ఉందని అంటున్నారు ట్రాన్స్‌కో అధికారులు. ఈ క్రమంలో రైతుల, అధికారుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి...

రబీలో వరి సాగు, బోర్ల వివరాలు మండలాల వారీగా...

మండలం	వరి సాగు విస్తీర్ణం (హెక్టార్లలో..)	వ్యవసాయ బోర్లు
మద్దూరు	1375	5300
కోస్గి	1435	4850
బొంరాస్‌పేట	1750	4260
దౌల్తాబాద్	1200	3250
కొడంగల్	950	2500

రైతులకు అవగాహన కల్పించాలి

– రాఘవేందర్‌రావు(రైతు), మద్దూరు



24గంటల విద్యుత్తుతో కొన్ని బోర్లు నిరంతరంగా నడుస్తున్నాయి. రైతులకు నీటి వృథాపై అధికారులతో అవగాహన కల్పించవలసి ఉంది. నీటి వసతి ఎక్కువగా ఉన్న కొందరు రైతులు నిరంతరం బోర్లను నడిపిస్తున్నారు. దీంతో భూగర్భజలాలు అడుగంటి నీరు తక్కువగా వస్తుంది. ముందస్తు జాగ్రత్తతో రైతులకు అవగాహన కల్పించి నీటి వృథాను అరికట్టాలి.

ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించుకోవాలి

– మల్లేశ్, ట్రాన్స్‌కో ఏఈ, మద్దూరు



నిరంతర సరఫరాను రైతులు సద్వినియోగ పర్చుకొని నీటిని, విద్యుత్తును పొదుపు చేయవలసిన అవసరం ఉంది. రైతులు స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించుకోవాలి. పంటలకు కావలసిన నీటిని వాడుకున్నాక విద్యుత్తు మోటార్లను ఆఫ్ చేసుకోవాలి. ముందస్తు జాగ్రత్తలతో సాగు చేసిన పంటలకు పూర్తి స్థాయిలో నీటిని అందించవచ్చు. తద్వారా పంటలు కాపాడుకోవాలి.

బోర్లు తగ్గిపోతున్నాయి

– రాజశేఖర్(రైతు), జాదరావుపల్లి



భూగర్భజలాలు తక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో నిరంతర విద్యుత్తుతో రైతులు నీరు తోడేస్తున్నారు. ఆరు రోజులుగా కొన్ని బోర్ల ద్వారా ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే భూగర్భజలాలు అడుగంటి బోర్లలో నీరు తక్కువగా వస్తుంది. పంటలకు అవసరానికి మించి నీటిని వాడుకుంటున్నారు. ఇదిలాగే కొనసాగితే నిరంతర విద్యుత్తుతో భవిష్యత్తులో వ్యవసాయానికి ఇబ్బందులు ఏర్పడతాయి.

రాత్రివేళల్లో నిలిపేస్తే సరి...

– కిష్టప్ప(రైతు), దోరేపల్లి



వ్యవసాయానికి అంతరాయం, లోఓల్టేజీ సమస్య లేకుండా సరఫరా చేస్తున్న విద్యుత్తుతో ఈ ప్రాంతంలో సాగు చేసిన పంటలకు నీరు సరిపోతుంది. నిరంతర విద్యుత్తుతో నీటి వృథా ఎక్కువగా అవుతుంది. గత ఆరు రోజులుగా రైతులకు అవగాహన లేక నిరంతర విద్యుత్తుతో సాగు నీరు వృథాగా పోతుంది. ఈ మేరకు రాత్రివేళల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయాలి.

కస్తూర్బా విద్యాలయంలో స్వపరిపాలన


విద్యార్థినులతో ఉపాధ్యాయులు

చిల్ముల్‌మైలారం, బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని చిల్ముల్‌మైలారం పరిధి చెట్టుపల్లితండాలోని కస్తూర్బా విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా పాలనాధికారిణిగా సీత, డీఈఓగా అనూష, జీసీడీఓగా శిరీష, ఎఈఓగా గంగ, పాఠశాల ప్రత్యేకాధికారిణిగా స్వాతిలు వ్యవహరించి పాఠశాలలో స్వపరిపాలన నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన స్వరూప, నిఖితలకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

జిల్లా స్థాయిలో రాణించడం అభినందనీయం


విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

గుండుమాల్, కోస్గి, న్యూస్‌టుడే: రామానుజన్ గణిత ప్రతిభా పరీక్షలో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతిని మాడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్వాతి సాధించడం అభినందనీయమని ప్రిన్సిపల్ బ్యూలా అన్నారు. ఈ మేరకు పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థినికి జ్ఞాపికను అందించి అభినందనలు తెలిపారు. విద్యార్థిని గత నెల 22న నారాయణపేటలో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం నిర్వహించిన పోటీలో చక్కని ప్రతిభ కనబర్చిందని ఆమె వివరించారు. అదేవిధంగా విద్యార్థినికి జిల్లా విద్యాధికారి సోమిరెడ్డి ప్రతిభాపత్రం, జ్ఞాపిక అందించారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు

హకీంపేట్, కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: హకీంపేట్ గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గ్రామానికి చెందిన 13 ఏళ్ల లోపు చిన్నారులు క్రికెట్ పోటీలో పాల్గొన్నారు. ఈ మేరకు వారికి ఆధ్యాత్మిక పుస్తకాలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి నగదు బహుమతి అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెరాస నాయకులు యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలతో అభివృద్ధి చెందాలి


మద్దూరులో గ్రామ సంఘాలతో సమావేశం

మద్దూరు, న్యూస్‌టుడే: బ్యాంకుల ద్వారా పొందిన రుణాలతో మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి పథకాలతో అభివృద్ధి చెందాలని ఎస్‌బీఐ మద్దూరు శాఖ ఫీల్డ్ అధికారి నర్సింహులు కోరారు. బ్యాంకు రుణాలను గడువులోగా చెల్లించి ప్రభుత్వం అందించే రాయితీలను పొందాలని సూచించారు. మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని 50 గ్రామ సంఘాల వీఓఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్త్రీ నిధి అప్పులు, బకాయి పడ్డ ఎస్సీ, ఎస్టీ నిధులను వెంటనే చెల్లించాలని తెలిపారు. గ్రామ సంఘాలు, చిన్న సంఘాల వారు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసుకుని లావాదేవీలపై చర్చించుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్తు ప్రణాళికలను ముందస్తుగానే రూపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం గోపాల్, నర్సింహరెడ్డి, సందప్ప, వెంకటయ్య, మాణిక్యప్ప, మొగులప్ప, పుష్పమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో యువత ముందుండాలి

కోస్గి, న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గందెవెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్‌నర్సిములు పేర్కొన్నారు. మండల పరిధిలోని తొగాపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన దారితో పాటు పలు కాలనీలలోని మురుగు కాలువలను శుభ్రం చేశారు. రోడ్లపై చెత్తను ఊడ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాలువలు, రోడ్లు, తాగునీరు, విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. అధికారులు గ్రామాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, స్వచ్ఛభారత్ దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటికీ రాయితీపై గ్యాస్ సిలిండర్‌ను ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద అందిస్తున్నారన్నారు. పేదల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఫసల్ బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర వంటి పలు పథకాలు అమలు చేస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నిరంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమం కొనసాగించాలని గ్రామ సర్పంచి రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు కిరణ్‌కుమార్, గుండుమాల్ భాస్కర్, కుంద్రు విజయ్‌కుమార్, రమేష్, వెంకట్‌రెడ్డి, హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.


తొగాపూర్‌లో శ్రమదానం చేస్తున్న నాయకులు

నేడు ఎమ్మెల్సీల పర్యటన

బొంరాస్‌పేట: మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ పథకంలో మంజూరైన ఆర్థికసాయం చెక్కులు అందించేందుకు ఆదివారం మండలానికి ఇద్దరు ఎమ్మెల్సీలు వస్తున్నట్లు రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీలు పట్నం నరేందర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలు బురాన్‌పూర్, బొంరాస్‌పేట, ఈర్లపల్లి, లగచర్ల, దుద్యాల గ్రామాల్లోని లబ్ధిదారులకు చెక్కులు అందిస్తారని ఆయన వివరించారు.

ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ

బొంరాస్‌పేట: మెట్లకుంటలో ట్యాంకు నిర్మాణానికి ఎంపీటీసీ సభ్యులు నర్సింహులు నాయుడు భూమి పూజ చేశారు. మిషన్ భగీరథ నీళ్లు గ్రామానికి అందించటంలో భాగంగా అనుగుణంగా అదనపు ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.

క్రికెట్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

మద్దూరు, న్యూస్‌టుడే: మండలంలోని జాదరావుపల్లిలో ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సహకారంతో మండల స్థాయి క్రికెట్ పోటీలను ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. పోటీలో 32 టీంలు పాల్గొననున్నట్లు, గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్, శివరాజ్, బాల్‌రాజ్, సుభాష్‌నాయక్, మల్లికార్జున్, పెద్దమల్లు, విజయ్, తిమ్మారెడ్డి, నందు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్

పోలీస్ స్టేషన్ - 284233 | సీఐ కార్యాలయం - 284225 | తహసీల్దార్ కార్యాలయం - 284236 | వ్యవసాయ కార్యాలయం - 284722 | ఏస్టీవో కార్యాలయం - 284359 | విద్యుత్ కార్యాలయం - 284226

అవినీతి నిరోధక శాఖ: 9440446143 | ఏంపీడీవో కార్యాలయం - 284227 | అటవీశాఖ కార్యాలయం - 284603 | సివిల్ ఆసుపత్రి - 284326 | ఐసీడీఏస్ కార్యాలయం - 284285

కోస్గి

ఏంపీడీవో కార్యాలయం - 281153 | తహసీల్దార్ కార్యాలయం - 281149 | విద్యుత్ కార్యాలయం - 281135 | పోలీస్ స్టేషన్ - 281133 | సివిల్ ఆసుపత్రి - 281134